
ఈనాడు
శ్రీకాకుళం
సోమవారం 28 ఆగస్టు 2017 | 16 పేజీలు

గుండె 'చెర'వు



- కథనం 2 లో

ఎచ్చెర్ల మండలం అజ్జరాం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని 34-16 సర్వే నెంబరులో ఉన్న ప్రభుత్వ బంద ఇది. ఇప్పుడంతా తోటలా మారిపోయింది. ఓ స్థానిక రైతు ఆక్రమించుకుని ఏకంగా నీలగిరి తోట సాగు చేస్తున్నాడు. కుప్పిలికి వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ఈ భూమి ప్రస్తుతం రూ. 10 లక్షల ధర పలుకుతోంది. ఆక్రమించిన రైతు పేరిట మండల రెవెన్యూ అధికారులు ఏకంగా అడంగల్ కూడా మంజూరు చేయడం విశేషం. ఇదొకటే కాదు.. ఎచ్చెర్ల మండలం అజ్జరాం పంచాయతీలోని చెరువులు, బందలు ఆక్రమణల కోరల్లో చిక్కుకుని చిక్కిపోతున్నాయి. వీటిని సంరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

– న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

మిర్తిబట్టికి మహర్దశ

- రూ. 30.85 కోట్ల 'అమృత్' నిధులతో సీసీ కాలువ పనులు
- టెండర్లు పిలిచిన ప్రజారోగ్యశాఖ
- కాలనీల ముంపు సమస్యకు ఇక శాశ్వత పరిష్కారం

భారీ వర్షం కురిస్తే చాలు.. శ్రీకాకుళం నగరంలో పలు ప్రాంతాలు, నగరానికి ఆనుకుని ఉన్న పంచాయతీల పరిధిలోని కాలనీలు ముంపునకు గురవుతాయి. ఇందుకు కారణం మిర్తిబట్టి. ఈ కాలువలో పూడిక, ఆక్రమణల కారణంగా భారీ వర్షాల సమయంలో పరిసర ప్రాంతాల ముంపు ముప్పు బారిన పడుతున్నాయి. ఏళ్లుగా వేధిస్తున్న ఈ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా ఎట్టకేలకు అడుగు ముందుకు పడుతోంది. మిర్తిబట్టి ప్రారంభం నుంచి నాగావళి నదిలో కలిసే వరకు 'అమృత్' పథంలో భాగంగా రూ. 30.85 కోట్లతో పూర్తి స్థాయిలో సీసీ కాలువగా మార్చనున్నారు. నగరంలో ఈ కాలువ పరిధిలోని కాలనీల మురుగునీరు, వరద నీరు నేరుగా కలెక్టరేట్ వద్ద గల పొన్నాడ వంతెన వద్ద నదిలో కలిసే అవకాశం ఉంటుంది. ఇది సాకారమైతే నగరంలో మురుగు, వరద సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉంటుంది.



రామలక్ష్మణ కూడలి వద్ద మిర్తిబట్టి

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

చాపురం పంచాయతీ పరిధిలో కొత్తరోడ్డు వద్ద జాతీయ రహదారి వద్ద నారాయణపురం కాలువకు అనుసంధానంగా మిర్తిబట్టి ఆరంభం అవుతోంది. అక్కడి నుంచి నగరంలోని వివిధ కాలనీల మీదుగా కలెక్టరేట్ వద్ద గల పొన్నాడ వంతెన వరకు 7 కి.మీ మేర విస్తరించి ఉంది. నగరంలోని ఆదివారంపేట, బలగ, ఇల్లీసుపురం, ఎ.ఎస్.ఎన్.కాలనీ, ద్వారకా నగర్, డీసీసీబీ కాలనీ, సానావీధి, కొన్నావీధి, విశాఖ ఏ, బీ కాలనీలతో పాటు రామలక్ష్మణ కూడలి, బ్యాంకర్సు కాలనీ, మహాలక్ష్మీనగర్ కాలనీ, అరసవల్లి ఇందిరావిజ్ఞాన్ భవన్, 80 అడుగుల రహదారి నుంచి వాంబే కాలనీ మీదుగా సాయిగిరి వెనుక పొన్నాడ వంతెన వద్ద నాగావళిలో కలుస్తుంది. నగరపాలక సంస్థ గతంలో పలుమార్లు నగరంలోని పి.ఎస్.ఎన్.ఎం.పాఠశాల, విశాఖ-బీ కాలనీలో పలు చోట్ల సీసీ కాలువ పనులు చేపట్టారు. ఈ ప్రాంతాలు మినహా మిగతా ప్రాంతాల్లో మిర్తిబట్టిని అమృత్ పథకంలో భాగంగా సీసీ కాలువగా మార్చనున్నారు.

రూ. 30.85 కోట్లతో టెండర్లు

మిర్తిబట్టి ప్రారంభం నుంచి నాగావళి నది వరకు 7 కి.మీ పరిధిలో పూర్తిస్థాయిలో సీసీ కాలువగా మార్చేందుకు అమృత్ పథకంలో భాగంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రూ. 30,85,10,000లతో ప్రజారోగ్య శాఖ ఇటీవల టెండర్లు పిలిచింది. గుత్తేదారులు వచ్చే నెల 7వ తేదీ వరకు టెండరులో పాల్గొనేందుకు అవకాశం కల్పించింది. అదే నెలలో 19వ తేదీన టెండరు తెరవనున్నారు. టెండరు ఖరారైన (మిగతా 15వ పేజీలో)

పట్నం గుట్టు గూగుల్‌లో..!



- వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు
- పక్కా సమాచార సేకరణకు సర్వే
- వారం రోజుల్లో ప్రారంభించే అవకాశం

జిల్లాలో ఇలా..

మున్సిపాలిటీ	నిర్మాణాలు	ఆస్తిపన్ను (రూ. కోట్లలో)
శ్రీకాకుళం నగరం	26,561	11.51
పలాస	15,691	3.38
ఇచ్ఛాపురం	7,107	2.02
పాలకొండ	7,221	1.78
ఆమదాలవలస	10,506	1.72
రాజాం	10,280	0.74

న్యూస్‌టుడే– రాజాం

ఎవరైనా కొత్తవారు పట్టణాల్లో ఇంటి చిరునామా కనుగొనాలంటే చుక్కలు కనిపిస్తాయి! ఇంటి చిరునామా ఆధారంగా కనుగొనడమూ అత్యంత క్లిష్టంగా మారింది. ఇవన్నీ అడ్డదిడ్డంగా ఉండడమే కారణం. ఇక భౌగోళికంగా ఏ ఇల్లు ఎక్కడుందో తెలుసుకోవడమూ కష్టమవుతోంది. ఈ రోజుల్లో దాదాపు అందరి చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్లుంటున్నాయి. ఇందులో చిరునామాల కోసం వెతుకుతున్న వారి సంఖ్యకు కొదవ లేదు. ఇలా వెతికిన వారికి నిరాశే మిగులుతోంది! ఇక మున్సిపాలిటీల ఆస్తులు, రహదారులు, కాలువలు ఎక్కడెక్కడున్నాయి? వాటి పరిస్థితి ఏమిటన్నది తెలుసుకోవడం ప్రభుత్వానికి కష్టమవుతోంది. అధికారులు ఇచ్చిన గజిబిజి నివేదికలే కారణమవుతోంది. ఈ సమస్యలన్నింటికీ అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అత్యాధునిక పద్ధతుల్లో వివరాలు సేకరించి గూగుల్‌లో పొందు పర్చాలని నిర్దేశించింది. వారం రోజుల్లో దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు చేపట్టారు.

శ్రీకాకుళం నగరం, పలాస, ఇచ్ఛాపురం, ఆమదాలవలస మున్సిపాలిటీలతో పాటు రాజాం, పాలకొండ నగరపంచాయతీల్లో ఇక ప్రతి ఇల్లూ గూగుల్‌లో దర్శనమివ్వనుంది. ఇంటి ప్రాంతం, చిరునామా ఇలా వివరాలన్నీ పక్కాగా దర్శనమివ్వనున్నాయి. విదేశాల్లో ఈ విధానం ఇప్పటికే పక్కాగా అమలవుతుండడంతో అక్కడ సాంకేతిక సాయంతోనే అన్ని వివరాలు ప్రజలు తెలుసుకొనే వీలుంటోంది. ఇదే విధానాన్ని ఇప్పుడు రాష్ట్రంలోనూ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించాల్సి ఉండడంతో.. కన్సల్టెన్సీలను జిల్లాల వారీగా ప్రభుత్వం నియమించింది. ఆర్‌వీజీ అసోసియేట్స్‌కు జిల్లా బాధ్యతను అప్పగించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే సర్వే ప్రారంభమైంది. ఈ విధానంలో పూర్తిస్థాయిలో సర్వే జరిగి వివరాలన్నీ ఆధునికీకరిస్తే.. పూర్తి పారదర్శకత సాధ్యమవుతుంది. ఆ దిశగానే చర్యలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా స్థానికంగా శిక్షణ కూడా సిబ్బందికి ఇస్తారు. జిల్లాలో అధికారికంగా 77,366 అసెస్మెంట్లున్నట్లు గుర్తించారు. వీటి ద్వారా ఏడాదికి రూ. 21.18 కోట్ల ఆస్తి పన్ను డిమాండుగా ఉంది. చాలా నిర్మాణాలు అనధికారికంగానే ఉన్నాయి. తద్వారా మున్సిపాలిటీలు (మిగతా 15వ పేజీలో)

విన్నపాలు.. బుట్టదాఖలు..!



- స్వీకరణతో సరి.. పరిష్కారం అంతంత మాత్రమే....
- డయల్ యువర్ కలెక్టర్‌దీ అదే తీరు

మండల, జిల్లాస్థాయిలో వినతులు ఇలా (మే 2 నుంచి ఆగస్టు 23 వరకు)	
మొత్తం వినతులు	- 7129
అపరిష్కృతమైనవి	- 5124
గడువులోగా పరిష్కారానికి వీలున్నవి	- 1667
గడువు పూర్తయినా పరిష్కారానికి నోచనివి	- 3457
పరిష్కారమైనవి	- 2005

న్యూస్‌టుడే– కలెక్టరేట్ (శ్రీకాకుళం)

మనకేదైనా కష్టం వస్తే ఏం చేస్తాం?
అధికారికి ఫిర్యాదు చేస్తాం.
అక్కడ పరిష్కారం కాకుంటే?
అంత కన్నా పెద్ద అధికారి వద్దకు వెళ్తాం.
జిల్లాలో పెద్ద అధికారి వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నా సమస్య అలాగే ఉంటే?
ఇంకెవరికి చెప్పుకోవాలి?
కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ఫిర్యాదుల విభాగానికి జిల్లా నలుమూలల నుంచి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి వస్తున్న వారికి చివరికి మిగులుతుందేమిటీ?
నిరీక్షణ.. ప్రదక్షిణలే!

ప్రజా సమస్యల పరిష్కార వేదికైన ఫిర్యాదుల విభాగంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుని వస్తుంటారు. మండల స్థాయిలో సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఎన్నో వ్యయప్రయాసలకోర్చి జిల్లా కేంద్రంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగే ఫిర్యాదుల విభాగానికి వస్తుంటారు. ఇక్కడకు వచ్చే అర్జీదారుల్లో దాదాపు 90 శాతం మంది సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే. కలెక్టర్‌కు తమ సమస్యను విన్నవిస్తే త్వరగా పరిష్కారం అవుతుందనేది వారి ఆశ. వారి ఆశలన్నీ ఎప్పుడూ (మిగతా 15వ పేజీలో)

చెరువులను ఎవరూ ఆక్రమించకూడదు. జలవనరుల్లో ఎటువంటి పనులు చేయకూడదు. ఇటువంటి ఆక్రమణలను అడ్డుకోవాల్సిన బాధ్యత అధికారులదే. ఇటువంటివాటిపై కఠినంగా వ్యవహరించాలి.

–ఇదీ సుప్రీంకోర్టు ఆదేశం

'జల'వనరుల్లో.. జలగలు

అజ్జరాం, దారపువానిపేట, కేకేనాయుడు పేట గ్రామస్థులు వారి గ్రామాల్లోని ఉపాధి వేతనదారులు చెరువుల్లో ఉపాధి పని చేసుకునేందుకు వెళ్లారు.. గ్రామ శివారున చెరువులు కనిపించకపోవడంతో ఇంటికొచ్చేశారు. మళ్లీ తరువాత రోజు వెళ్లారు.. అయినా కనిపించలేదు. కొద్ది రోజులు తరువాత వెళ్తే మొక్కలున్నాయ్, మళ్లీ వెళ్లి చూస్తే చెట్లు ఉన్నాయి. తరువాత తహశీల్దార్ కార్యాలయంలో అడిగితే అసలు విషయం తెలిసింది. ఆ తోటలు ఉన్నవే చెరువులనే చేదు నిజం తెలిసింది.

- చెరువులనే తోటలుగా మార్చేసిన వైనం
- రూ.కోట్ల విలువైన భూములు పరులపాలు
- ఆక్రమించుకున్న వారి పేరునే 1బీలు
- చూస్తూ ఊరుకుంటున్న అధికారులు
- ఉపాధి పనులకు వెళ్తే అడ్డగింత

ఆక్రమణదారులనే జలగలు..
జలవనరులను పీల్చేస్తున్నారు..
చెరువులే లక్ష్యంగా ఏకంగా తోటలు వేసేస్తున్నారు..
మడుగు కనిపిస్తే చాలు అక్కడ మొక్కలు పెంచేస్తున్నారు..
ఇప్పుడు ఆ మొక్కలు తోటలై.. అడవులను తలపిస్తున్నాయ్..
మరి మన అధికార ఘనం ఏంచేస్తోంది.
ఈ ఆక్రమణలను ఎందుకు అడ్డుకోలేదు.
ఆక్రమించుకున్న వారికే
1బీలు ఎందుకు ఇచ్చారు.

న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

ఎచ్చెర్ల మండలం అజ్జరాం గ్రామంలో ఉన్న రెండు పెద్ద చెరువులు, ఎనిమిది ప్రభుత్వ బందల్లో సుమారు 12 ఎకరాల భూమి ఆక్రమణలకు గురైంది. ఆ భూముల్లో ఏకంగా తోటలే వెలిశాయి. కొందరు భూస్వాములు వీటిని ఆక్రమించుకొని తోటలు వేసి అక్రమ ఆర్జనకు పాల్పడుతున్నారు. ఆక్రమణల్లో ఉన్న వాటికి ఉపాధిహామీ పథకం, నీరు-చెట్టులో నిధులు కేటాయించిన అధికారులకు క్షేత్రస్థాయి నిజాలు విశ్మయం కలిగించాయి. రూ.కోట్ల విలువైన భూములు ఆక్రమణదారుల చెంతకు వెళ్లడమే కాకుండా రూ.కోట్ల విలువైన అభివృద్ధి పనులు నిలిచిపోయాయి.

- గ్రామం : గొల్లపేట
- చెరువు విస్తీర్ణం : 7.36 ఎకరాలు
- ప్రస్తుత పరిస్థితి : మొత్తం చెరువులో 2.5 ఎకరాలు ఆక్రమణకు గురైంది. ఇక్కడ నీలగిరి తోటలు వేసేశారు. ఇటీవల నీరు-చెట్టు కార్యక్రమంలో పనులు చేసేందుకు పనులు ప్రారంభిస్తుంటే ఆక్రమణ దారులు అడ్డుకున్నారు. దీంతో పనలు నిలిచిపోయాయి.





- ఇది అజ్జరాం పంచాయతీ దారపువానిపేటకు ఆనుకొని సర్వే నెంబర్ 59-4లో ఉన్న 1.35 ఎకరాలు విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ బంద. ఇది ప్రస్తుతం 20 సెంట్లకు మాత్రమే పరిమితమైంది. 1.15 ఎకరాలు ఆక్రమణకు గురైంది. స్థానిక వ్యక్తి ఆక్రమించుకొని కోళ్ల ఫారం నిర్వహిస్తున్నారు. ఇటీవల ఉపాధిహామీ పథకం ద్వారా పనులు చేసేందుకు కూలీలు వెళ్తే పని చేసేందుకు వీలు లేదని ఆక్రమణదారుడు అడ్డుకున్నాడు.

- గ్రామం : దారపువానిపేట
- చెరువు : దెయ్యాల బంద
- విస్తీర్ణం : 1.40 ఎకరాలు
- ఏంచేశారు : ఈ బందను పూర్తిగా ఆక్రమించేశారు. సెంటు కూడా లేకుండా స్థానిక రైతు ఆక్రమించుకొని నీలగిరి తోట వేశాడు.
- **అధికారులు ఏంచేశారు:** దీనికి ఇదే రైతు పేరిట రెవెన్యూ అధికారులు మీసేవ అడంగల్ మంజూరుచేశారు. ప్రభుత్వ బంద పట్టా ఇవ్వాడానికి వీలు లేదు. పట్టా లేకపోతే పాసుపుస్తకం, మీసేవ అడంగల్ కూడా ఇవ్వకూడదు. ప్రస్తుతం ఆక్రమించుకొన్న రైతు పేరిట ఎటువంటి ఖాతా నెంబరు లేకుండానే మీసేవ అడంగల్ వస్తుంది.



- గ్రామం : అజ్జరాం
- చెరువు విస్తీర్ణం : 9.32 ఎకరాలు
- ప్రస్తుత పరిస్థితి : 3 ఎకరాల భూమి ఆక్రమణకు గురైంది. స్థానిక రైతులు నీలగిరి తోటలు సాగుచేస్తున్నారు. ఇటీవల నీరు-చెట్టు కార్యక్రమంలో పనిచేసేందుకు పనులు ప్రారంభిస్తే అడ్డుకోవడంతో పనులు నిలిచిపోయాయి.
- ఇదే పంచాయతీలోని సర్వే నెంబరు 35-3లో ఉన్న 1.90 ఎకరాల ప్రభుత్వ బందలో 0.90 ఎకరాల విస్తీర్ణం ఆక్రమణకు గురైంది.
- అజ్జరాం పంచాయతీలో సర్వే నెంబర్ 61-1లో ఉన్న 32 సెంట్ల ప్రభుత్వ బంద కనిపించకుండా పోయింది.
- వీటితోపాటు సర్వే నెంబర్ 73లో ఉన్న 0.61 ఎకరాల ప్రభుత్వ బందలో 0.50 ఎకరాలు ఆక్రమణకు గురైంది.



అజ్జరాం సమీపంలోని పెద్దచెరువులో మూడు ఎకరాల్లో వేసిన తోటలు

- గ్రామం: కొత్త కూర్మినాయుడుపేట
- విస్తీర్ణం : 1.24 ఎకరాలు
- ఎక్కడ : గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వబంద.
- ప్రస్తుత పరిస్థితి : ఈ బందలో ఒక సెంటు కూడా మిగలకుండా స్థానిక రైతు ఆక్రమించుకొన్నాడు. దీనికి రెవెన్యూ అధికారులు 1బీ సైతం మంజూరు చేసేశారు.
- అజ్జరాం పంచాయతీలో కొత్తకూర్మినాయుడుపేటకు పోయే ప్రధాన రహదారిలో ఉన్న ప్రభుత్వ బంద. దీని విస్తీర్ణం 49 సెంట్లు. పూర్తిగా స్థానికంగా ఉన్న ఓ వ్యక్తి ఆక్రమించుకొని జీడి తోటలు సాగుచేస్తున్నాడు.



కొత్తకూర్మినాయుడుపేట రహదారికి ఆనుకొని ఉన్న చెరువులో వేసిన జీడి మామిడి తోటలు

కార్యాలయంలో జరిగుండొచ్చు..

అజ్జరాం పంచాయతీలో చెరువులు, బందలు చాలా వరకూ ఆక్రమణలో ఉన్నాయి. ఆక్రమణలో ఉన్నట్లు అధికారులుకు తెలియజేశాను తప్పా ఎవరికీ పాసుపుస్తకం, 1(బీ) ధ్రువపత్రం మంజూరు చేయలేదు. నాకు తెలియకుండా రెవెన్యూ కార్యాలయంలో కొన్ని జరగి ఉండవచ్చు.

–దారపు అసిరినాయుడు, వీఆర్వో, అజ్జరాం.

క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం..

ప్రస్తుతం ఎస్ఈజెడ్ సర్వే నిర్వహిస్తున్నాం. ఇది పూర్తయ్యాక అజ్జరాం పంచాయతీలో ఉన్న ప్రభుత్వ చెరువులు, బందలు సర్వే చేసి ఆక్రమణలు ఉంటే తొలగిస్తాం. అక్రమణలు గుర్తిస్తే నోటీసులు ఇచ్చి వారి వద్ద ఉన్న ఆధారాలు ఆధారంగా చర్యలు తీసుకుంటాం.

–కిమిడి రామ్మోహన్‌రావు, తహశీల్దార్, ఎచ్చెర్ల

ముగిసిన క్రీడా పోటీలు

హాజరైన సీతంపేట, పార్వతీపురం ఐటీడీఏల పీవోలు



కబడ్డీ పోటీలో దృశ్యం

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరి ఒలింపిక్స్ క్రీడా పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఫైనల్ పోటీల్లో గిరిజన యువత హోరాహోరీగా తలపడింది. సీతంపేట ఉన్నత పాఠశాల మైదానంలో గత రెండు రోజులుగా 18 ఏళ్లు నిండిన గిరిజన యువతీ, యువకులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. ముగింపు రోజున సీతంపేట, పార్వతీపురం ఐటీడీఏల పీవోలు ఎల్.శివశంకర్, లక్ష్మీషాలు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఫైనల్ పోటీలను తిలకించారు. పురుషులకు సంబంధించి వాలీబాల్ పోటీల్లో దోనుబాయి విద్యార్థులు(ప్రథమ), శ్రీకాకుళం (ద్వితీయ), కోడిశ(తృతీయ) స్థానాలు సాధించాయి. కబడ్డీకి సంబంధించి పెంటిబద్ర విద్యార్థులు(ప్రథమ), కంగరపుట్టి(ద్వితీయ), పలాస పోస్టు మెట్రిక్ వసతి గృహం విద్యార్థులు(తృతీయ) స్థానాలు సాధించారు. బాలికలకు సంబంధించి వాలీబాల్ పోటీల్లో గదబపేట(ప్రథమ), పాండ్ర(ద్వితీయ), సీతంపేట డిగ్రీ కళాశాల విద్యార్థినులు(తృతీయ) స్థానాలు సాధించారు. వీరికి సెప్టెంబరు 3వ తేదీన సీతంపేట జలవిహార్ వద్ద జరపనున్న ప్రత్యేక కార్యక్రమంలో నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు ఐటీడీఏ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో గున్ను రామ్మోహనరావు, సీతంపేట బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండగొర్రి సుబ్బారావు, క్రీడల సమన్వయకర్త మంతిన వాసుదేవాచారి, వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్.సి.రెడ్డి, వి.ఎ.భాస్కర్, ఎం.వాసుదేవాచారి, జె.జె.రెడ్డి, అక్బర్, పి.రమణమూర్తి, వెంకటరావు, వెంకటరమణ, రాజారావు, ఎస్.మల్లిక, రవి, సింహాచలం, బి.వి.రమణమూర్తి, బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మాట్లాడుతున్న అదనపు ఎస్పీ షిరీన్ బేగం

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడడంతో పాటు శారీరక, మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని అదనపు ఎస్పీ షిరీన్ బేగం అన్నారు. శ్రీకాకుళంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్విమ్మింగ్, బాక్సింగ్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్‌డీఓ బి.శ్రీనివాస కుమార్, మానిటరింగ్ అధికారి ఎల్.దేవానందం, స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు హారికా ప్రసాద్, కార్యదర్శి కాంతారావు, కోచ్‌లు అప్పలనాయుడు, ఉమామహేశ్వరరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పొలాలు మునిగాయి.. రైతును ముంచాయి

● బీలలో ముంపునకు గురైన పొలాలు ● వెయ్యి ఎకరాలకు పైగా పంట నష్టం
● బీలబట్టి అసంపూర్తి పనులే కారణం ● అవస్థలు పడుతున్న అన్నదాతలు

న్యూస్‌టుడే- సోంపేట

ఇటీవల కురిసిన వర్షాలకు బీల ప్రాంతంలో వెయ్యి ఎకరాలకు పైగా పంటపొలాలు ముంపునకు గురయ్యాయి. బీల కాల్వలో నీరు అందుబాటులో ఉండడంతో జిల్లాలో మిగిలిన ప్రాంతాల కన్నా ముందుగా ఇక్కడ ఖరీఫ్ పనులు నిర్వహించి నాట్లు వేశారు. మూడు రోజులుగా కురిసిన వర్షాల నేపథ్యంలో మహేంద్రగిరుల నుంచి వరదనీరు బీలలో చేరడంతో పంటపొలాలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. కొంతమేరకు కాలవ ద్వారా నీరు వెళ్లినా మిగిలిన నీరు ప్రవహించేందుకు అవకాశం లేకపోవడంతో పంట పొలాలను ముంచెత్తింది. బీల కాల్వ పనులు పూర్తిస్థాయిలో నిర్వహించనందునే ఏటా తాము నష్టాలపాలవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సోంపేట, కంచిలి, కవిటి మండలాల పరిధిలోని వెయ్యి ఎకరాలకు పైగా పంట పొలాలు ముంపు బారిన పడడంతో మళ్లీ నాట్లు వేయాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు పేర్కొంటున్నారు. బారువపేట వద్ద కంబ ప్రాంతంలో వరద నీరు చేరడంతో కిలోమీటరు మేర కాలవ వెడల్పుగా ఉన్నంతవరకు ఇబ్బంది లేకపోయినా ఆ తరువాత నుంచి పంట పొలాల్లోనే వరద నీరు చేరింది. దీంతో బారువ, బారువపేట, గొల్లగండి, ఇసకలపాలెం, బెంకిలి, జింకిభద్ర, పలాసపురం, లక్కవరం, కుత్తుమ, రుషికుద్ద, మాణిక్యపురం, బల్లిపుట్టుగ గ్రామాల పరిధిలో నాట్లు వేసిన పొలాల్లో నాలుగు రోజులుగా వరద నీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు నెలకొన్నాయి. మరో రెండు, మూడు రోజులు నీరు నిల్వ వుంటే పంట కుళ్లిపోతుందని రైతులు చెబుతున్నారు.



నీట మునిగిన పంట పొలాలను చూపుతున్న రామయ్యపట్నం రైతులు



సాగరంలా మారిన రుషికుద్ద పంట పొలాల దుస్థితి

ముంచెత్తుతున్న ఎగువభాగం నీరు

ఎగువభాగం నుంచి వచ్చే మిగులునీరు ఏటిబట్టి, పూనిగెడ్డల ఆయకట్టు భూములను ముంచెత్తడంతో పలాసపురం, లక్కవరం, బారువపేట రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలవ అభివృద్ధి పనులు నిర్వహించకపోవడంతో ఖరీఫ్‌లో ఏళ్లతరబడి తాము నష్టపోతున్నామని రైతు ప్రతినిధులు బెందాళం బాబూరావు పేర్కొంటున్నారు. ఏటిబట్టి, బీలకాల్వ, పూనిగెడ్డల నుంచి ప్రవహించే నీరు నేరుగా సముద్రంలోకి వెళ్లేందుకు వీలుగా ఏర్పాట్లుచేస్తే తప్ప తమ సమస్య పరిష్కారం కాదని బాబూరావుతో పాటు బెందాళం అశోక్, నిట్టగోపాల్, భాస్కరరావు పేర్కొన్నారు. చిన్నపాటి వర్షాలకే పంట ప్రాథమిక దశలో ముంపునకు గురవడంతో దిగుబడి తగ్గిపోతాయని, వారం, పది రోజులు ఇలాగే నీరు నిలిచిపోతే పంట కుళ్లిపోతుందన్నారు. బీల కాల్వను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి నాలుగుచోట్ల షట్టర్లు ఏర్పాటుచేసి ఏటిబట్టి, పూనిగెడ్డల మిగులునీరు కాల్వలోకి వెళ్లేలా అనుసంధానం చేస్తే తప్ప రైతుల ఇబ్బందులు తప్పవంటున్నారు.



బారువపేట పరిధిలో ముంపులో పంట పొలాలు

అసంపూర్తి పనులే కారణం

బీలబట్టి 18 కిలోమీటర్ల విస్తీర్ణంలో ప్రవహిస్తుండగా ఆరు కిలోమీటర్ల మేర కాల్వ తవ్వకాలు జరిపి వదిలేయడంతో ఖరీఫ్ పంటలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వరద నీరంతా కాల్వలోకి చేరే ప్రారంభంలో రెండు కిలోమీటర్ల మేర తవ్వకాలు జరిపి తరువాత ఐదు కిలోమీటర్లు వదిలి మళ్లీ రుషికుద్ద వద్ద నాలుగు కిలోమీటర్ల మేర కాలవ పనులు చేసి వదిలేశారు. అర్ధంతరంగా చేపట్టిన ఈ పనులతో కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. వరదనీరు నేరుగా కాలవ నుంచి ప్రవహించకుండా పంట పొలాల్లోకి చేరి సాగరం మాదిరిగా తయారవుతుంది. చిన్నపాటి వర్షాలకు సైతం బీల ప్రాంతంలో మూడు మండలాల పరిధిలో వేలాది ఎకరాలు ముంపునకు గురయ్యే ప్రమాదమున్నా సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టకపోవడంతో రైతులు నష్టపోతున్నారు.

వరదనీరు వెళ్లే మార్గం లేదు



వరదనీరు నేరుగా కాలవ ద్వారా ప్రవహిస్తే పంట పొలాలకు ఇబ్బందిఉండదు. చిన్నపాటి వర్షాలకే పొలాలు చెరువుల మాదిరిగా మారాయి. ఇప్పటివరకు ఉన్న పంట నాశనమయ్యే పరిస్థితి కనిపిస్తుంది. అధికారులు బీలప్రాంతంపై ప్రత్యేక దృష్టిపెట్టి వరదనీరు నేరుగా సముద్రంలోకి కలిసేందుకు వీలుగా పూర్తిస్థాయి పనులు నిర్వహించాలి. ఏటా ఐదువేల ఎకరాలకు పైగా పంట పొలాలు ముంపునకు గురవుతుండడంతో వాటిపై ఆధారపడిన వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. ఇప్పటికైనా మా సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి.

-నిట్ట గోపాల్, బీల ఆయకట్టు రైతు

రహదారి ప్రమాదంలో వృద్ధుడి మృతి

అరసవల్లి, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని రామలక్ష్మణ కూడలి సమీపంలో ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందాడు. కొత్తూరు మండలం లబ్బ గ్రామానికి చెందిన జామి శశిభూషణరావు (70) అనే వ్యక్తి ఆదివారం రామలక్ష్మణ కూడలి నుంచి సూర్యమహల్ కూడలి వైపు నడుచుకుని వస్తుండగా, వెనుక వైపు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శశిభూషణరావును చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

చెరువులో పడి వ్యక్తి దుర్మరణం

బాలకృష్ణాపురం (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తూ చెరువులో జారిపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఇచ్ఛాపురం మండలంలోని బాలకృష్ణాపురం గ్రామంలో జరిగింది. ఆదివారం గ్రామంలో ఓ మహిళ మృతి చెందడంతో అంత్యక్రియలకు హాజరైన బోరుబద్ర దానయ్య(49) చెరువులో స్నానానికి దిగాడు. ప్రమాదవశాత్తూ జారి పడటంతో నీట మునిగిపోయాడు. అక్కడివారు వెంటనే స్పందించి, అతన్ని బయటకుతీసి, ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజికఆసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం, మెరుగైన వైద్యం కోసం బ్రహ్మపుర వైద్య కళాశాలకు తరలించారు. అక్కడ కూడా కొంత చికిత్స అనంతరం, విశాఖపట్నం తీసుకువెళ్లాలని వైద్యులు సూచించడంతో తిరిగొస్తుండగా, మార్గమధ్యంలోనే దానయ్య మృతి చెందాడు. దానయ్యకు భార్య వరలక్ష్మి, కుమారులు భీమారావు, నవీన్, పవన్ ఉన్నారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం.చిన్నమనాయుడు తెలిపారు. మృతదేహాన్ని శవపంచనామా కోసం ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు.



మృతుడు బోరుబద్ర దానయ్య

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్)
లైవ్: 92; డ్రస్డ్: 139; స్కిన్‌లెస్: 159;
వెన్‌కాబ్: లైవ్: 93; డ్రస్డ్: 130; స్కిన్‌లెస్: 153,
సుగుణ: లైవ్ 94; డ్రస్డ్: 136; స్కిన్‌లెస్: 160.

కొడుకు చితికి నిప్పుపెట్టిన తల్లి

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: నవ మాసాలు మోసి, కని పెంచిన కొడుకు పెరిగి పెద్దయ్యాక తనను ఆదరిస్తాడని గంపెడు ఆశ పెట్టుకొన్న ఆ మాతృమూర్తి కన్న కొడుకు చితికి నిప్పుపెట్టాల్సి రావడంతో గుండెలవిసేలా రోదిస్తోంది. మండలకేంద్రం మెళియాపుట్టిలో ఆదివారం ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది. స్థానిక రాజావీధికి చెందిన మాడుగుల సావిత్రమ్మ, సింహాద్రి దంపతుల కుమారుడు విశ్వేశ్వరరావు(29). ఇతను చిన్నప్పుడే తండ్రి సింహాద్రి కుటుంబాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయాడు. అప్పటినుంచి తల్లి సావిత్రమ్మ అన్నీ తానై కొడుకును పెంచి పెద్దచేసింది. గిరిజన గ్రామాలలో ప్రైవేటుగా వైద్యసేవలందిస్తున్న విశ్వేశ్వరరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వ్యాధి తీవ్రమవడంతో ఆదివారం మృతిచెందాడు. తండ్రి లేకపోవడంతో తల్లి సావిత్రమ్మ కొడుకు మృతదేహానికి తలకొరివి పెట్టింది. దీన్ని చూసిన స్థానికులు కంటతడిపెట్టారు.



కొడుకు మృతదేహానికి తలకొరివి పెడుతున్న తల్లి

ఏ కష్టమొచ్చిందో?

చీమలమందు తాగి వివాహిత మృతి

జి.సిగడాం, న్యూస్‌టుడే: ఆ తల్లికి ఏ కష్టం మొచ్చిందో తెలియదు, పిల్లల ముఖం చూడకుండా క్షనికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ పిల్లలను తల్లిలేనివారిని చేసింది. ఉమ్మడిగా అందరి కుటుంబ సభ్యులతో కలిసి ఉండే ఆమె మేనమామనే వివాహం చేసుకొన్న ఆమె అందరితో కలిసిపోయి ఉండేది. ఈమె ఆకస్మిక మరణం అందరినీ కలచి వేసింది. జి.సిగడాం మండలం నడిమివలస గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు చెప్పిన వివరాలు ప్రకారం.. రేగిడి మండలం సోమరాజుపేట గ్రామానికి చెందిన కల్యాణి, జి.సిగడాం మండలం నడిమివలస గ్రామానికి చెందిన మీసాల గోవిందతో ఏడేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి దిల్లీశ్వరి, చైతన్య ఉన్నారు. భర్త పొక్లెయిన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. కొంత కాలంగా భర్త గోవిందరావు మద్యం తాగి ఇంటికి వస్తుండడంతో గొడవలు పాల్పడుతున్నారని భర్తను బెదిరించేందుకు శుక్రవారం రాత్రి 10.30 గంటలకు ఎవరికీ తెలియకుండా చీమలమందు తాగిందని తెలిపారు. ఆ రోజు రాత్రి వాంతులు అవ్వడంతో ఏమి జరిగిందని కుటుంబ సభ్యులు అడగ్గా ఏమీలేదని చెప్పడంతో గ్రామంలో ఆర్.ఎం.పి. వైద్యాధికారితో చికిత్స చేయించారు. శనివారం రాత్రి పరిస్థితి విషమించడంతో రాజాం కేర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా పరిస్థితి బాగోలేకపోవడంతో శ్రీకాకుళం రిమ్స్‌లో చేర్చగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందినట్లు పోలీసులు చెప్పారు. రిమ్స్ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు. హెచ్.సి. అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన కళ్యాణి



కళ్యాణి (పాతచిత్రం)

అనాథలైన పిల్లలు

కల్యాణికి దిల్లీశ్వరి(4), చైతన్య(2) ఏళ్ల వయసున్న పిల్లలు ఉన్నారు. తల్లి కనిపించకపోవడంతో అమ్మ ఏదీ అని పిల్లలు అడుగుతుండడం కలచివేసింది. కుటుంబ సభ్యులకు ఎంత నచ్చచెప్పినా పిల్లలు మాత్రం అమ్మకావాలని ఏడుస్తుండడం పలువురిని కంట తడిపెట్టించింది. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఇచ్ఛాపురం

చిన్నారుల స్వచ్ఛభారత్

బెజ్జిపుట్టుగ (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : తీరప్రాంత మత్స్యకార పెద్ద కర్రివానిపాలెంలో సత్యసాయి భజనమండలి చిన్నారులు ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులంతా శ్రమదానంతో గ్రామపరిసరాలను శుభ్రం చేశారు. ప్రధాన, అనుసంధాన రోడ్లకు ఇరువైపులా కలుపుమొక్కలు తొలగించారు. వీధులను చీపుళ్లతో ఊడ్చి శుభ్రం చేశారు.

కొనకలో సత్యసాయి గ్రామసేవ

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట సత్యసాయి యువజన సంఘం ఆధ్వర్యంలో కంచిలి మండలం కొనకలో గ్రామసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం యువజన సంఘం సభ్యులు గ్రామంలో నగరసంకీర్తనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడ జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులకు పాదరక్షకులు, పులిహోరా పంపిణీ చేశారు.

ఆర్టీసీ ఆధ్వర్యంలోనే సరకుల రవాణా



సోంపేటలో రవాణా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న శివకుమార్

సోంపేట, న్యూస్‌టుడే: ఎ.ఎన్.ఎల్. సంస్థ ద్వారా సరకుల రవాణా చేస్తున్న ఆర్టీసీ సెప్టెంబరు నుంచి సొంతంగానే నిర్వహిస్తుందని, దీన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీయస్ ఆర్టీసీ పలాస డిపో మేనేజర్ పి.శివకుమార్ కోరారు. ఆదివారం సోంపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సరకుల రవాణా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ అన్ని ఆర్టీసీకాంప్లెక్స్‌ల వద్ద పార్శిల్ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని, టికెట్ బుకింగ్ ఏజెంట్‌ల ద్వారా సరకు రవాణా చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు బస్సు సౌకర్యం ఉన్నందున 24 గంటలలోనే తమ సరకులను రవాణా చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సోంపేట కళాసీ సంఘ ప్రతినిధులు, ఏపీయస్ ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువలో ఆర్టీసీ

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఆర్టీసీ సంస్థ ద్వారా ప్రజలకు, వ్యాపారులకు మరింత విస్తృత సేవలందించేందుకు సొంతంగా పార్శిల్ విభాగాన్ని నిర్వహిస్తున్నామని పలాస ఆర్టీసీ డిపో మేనేజర్ పి.శివకుమార్ తెలిపారు. ఆదివారం ఇచ్ఛాపురం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో పాత ఎ.ఎన్.ఎల్. విభాగాన్ని ఆర్టీసీ పార్శిల్ విభాగంగా మార్పుచేస్తూ, దానిని ప్రారంభించారు. ఎ.ఎన్.ఎల్. పార్శిల్ సంస్థతో ఒప్పందం రద్దయిన విషయాన్ని ఆయన పేర్కొన్నారు. ఇచ్ఛాపురంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేక సర్వీసును త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రెండు పర్యాయాలు ఈ బస్సు ఏపీ మోడల్‌స్కూల్‌కు విద్యార్థులు చేరవేస్తుందన్నారు. ఇక వనిత కార్డులను పొందడం ద్వారా ప్రయాణ టికెట్టులో పది శాతం రాయితీతో పాటు, రూ.లక్ష ప్రమాద బీమా సౌకర్యం పొందవచ్చునని డి.ఎం.శివకుమార్ పేర్కొన్నారు.

ఆదర్శం పేరు... సౌకర్యాలు కనరు

- ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌లో పరిస్థితి
- ఆదాయమొస్తున్నా ప్రయాణికుల్ని పట్టించుకోరు
- ప్రశ్నిస్తే సమాధానం ఇవ్వని అధికారులు
- ఆర్టీఐని ఆశ్రయించిన ఓ మహిళ



ఎండలో ప్రయాణికుల పాట్లు

న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం రైలు నిలయం ద్వారా వచ్చే ఆదాయం కన్నా, తక్కువ ఆదాయం వచ్చే రైలు నిలయాలలో ఎక్కువ రైళ్లను నిలుపుతున్నారు. ఇచ్ఛాపురాన్ని ఆదర్శ రైలు నిలయంగా చేశామని రైల్వే అధికారులు ప్రకటించారు. ఏటా రూ. కోట్లలో పెరుగుతున్న ఆదాయాన్ని పొందుతూ, వాటితో ఇతర రైలు నిలయాలను అభివృద్ధి చేసుకుంటున్నారు. కానీ ఇచ్ఛాపురం రైలు నిలయాన్ని మాత్రం విస్మరిస్తున్నారు. వర్షం పడితే ఇక్కడ చేతిలో గొడుగు ఉంటే తప్ప రైలు ఎక్కలేని పరిస్థితి. ఎందుకీ నిర్లక్ష్యం, ఇచ్ఛాపురం రైలు నిలయాన్ని ఎప్పుడు అభివృద్ధి చేస్తారని ఇచ్ఛాపురానికి చెందిన ఓ మహిళ సమాచార హక్కుచట్టం ద్వారా రైల్వే ఉన్నతాధికారులను ప్రశ్నించింది. దాంతో వారు లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తూ, ఈ ఏడాది నుంచి నిధులు కేటాయించి, అభివృద్ధి పనులు చేపడతామని గతంలోలాగే తెలియజేశారు. అలాగే సమీప రైలునిలయాల ఆదాయ వివరాలను కూడా చెప్పారు. సాధారణ గృహిణిగా ఉన్న కాసులదేవి పార్వతి రైల్వే అధికారులపై స.హ.చట్టాన్ని ఆశ్రయించడంపై సర్వత్రా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆమె చెప్పిన వివరాల మేరకు.. ఏ ఏడాదికి ఆ ఏడాది ఏదో నెపం చూపి, ఇచ్ఛాపురం రైలు నిలయం అభివృద్ధి, రైళ్ల నిలుపుదలకు మొండిచేయి చూపుతున్న తీరును ఆమె ప్రశ్నించారు. రాజకీయ ఒత్తిళ్లు ఉన్న నిలయాలకే ప్రాధాన్యమిస్తున్న తీరును తాను గమనించానని పార్వతి చెప్పారు. ఇచ్ఛాపురం రైలు నిలయాన్ని 2015-16 ఆర్థిక సంవత్సరంలో ఆదర్శ స్టేషన్‌గా ఎంపిక చేశామని, 2016-17 ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించి, అన్ని సౌకర్యాలు సమకూరుస్తామని రైల్వే బోర్డు అధికారులు వెల్లడించారు. ఈమేరకు ఇచ్ఛాపురంలో సామగ్రి భద్రపరచుకునే గది, కంప్యూటరైజ్‌డ్ ప్లాట్‌ఫారమ్ ప్రకటనలు, రైలు గుర్తింపు ఫలకాలు, కోచ్ గుర్తింపుబోర్డులు, పే అండ్ యూజ్ టాయిలెట్స్, నిరంతర విద్యుత్తు దీపాలు, దివ్యాంగులకు టాయిలెట్స్, దివ్యాంగులకు రవాణా సౌకర్యం, చక్రాల కుర్చీలు.. ఇలా పదిరకాల సౌకర్యాలను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు.

ఆదాయంలో మేటిగా..

ఒడిశా కుర్ధా డివిజన్‌లో ఇచ్ఛాపురం రైలు నిలయం నుంచి సంతృప్తికరమైన ఆదాయం వస్తోందని రైల్వే అధికారులే పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, సోంపేటలతో పాటు ఒడిశాలోని కళ్లికోట, ఛత్రపూర్ రైలు నిలయాల ఆదాయ వివరాలను కోరగా, 2011-12 ఆర్థిక సంవత్సరం నుంచి 2016-17 ఆర్థిక సంవత్సరం వరకు లెక్కలు చెప్పారు. ఏ ఏడాదిలోనూ, ఏ నెలలోనూ ఇచ్ఛాపురం ఆదాయాన్ని మించి ఇతర రైలు నిలయాల ఆదాయం లేదని వారి లెక్కలే చెపుతున్నాయి. ఆ మూడు రైలు నిలయాల కన్నా రైళ్ల నిలుపుదల తక్కువే అయినా, వారికన్నా అధికఆదాయం అందిస్తున్న ఇచ్ఛాపురం రైలు నిలయాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థంకావడం లేదని పార్వతి వాపోయారు. ఒడిశా రైలు నిలయాలు రెండింటి కన్నా, సోంపేట ఆదాయమే కాస్త మెరుగ్గా ఉందని, అయినా ఆంధ్రా రైలు నిలయాలపై వివక్ష చూపుతున్నట్లు వారి చర్యలే స్పష్టం చేస్తున్నాయన్నారు.

2016-17 ఆదాయమే పరిగణనలోకి తీసుకుంటే..

రైలు నిలయం	టికెట్ల అమ్మకం	ఆదాయం (రూ.)
ఇచ్ఛాపురం	7,01,329	668.00 లక్షలు
సోంపేట	4,62,352	555.72 లక్షలు
కళ్లికోట	2,98,188	284.20 లక్షలు
ఛత్రపూర్	4,87,614	455.46 లక్షలు



ఇచ్ఛాపురం రైలునిలయం నామఫలకం దిగువ తల దాచుకుంటున్న ప్రయాణికులు

ఆదాయం తక్కువగా ఉన్నా ఒడిశా రైలు నిలయాలలో పూరీ - అహ్మదాబాద్ రైలును నిలుపుతారు. అదే ఇచ్ఛాపురానికి అడిగినా కుంటిసాకులు చెపుతున్నారు. అదే కాదు.. హౌరా-యశ్వంత్‌పూర్, హీరాకుడ్ రైళ్ల నిలుపుదలకూ అడ్డంకులు ఏర్పరుస్తున్నారు. ఏ ప్రాతిపదికన ఒడిశా రైలు నిలయాలకు ప్రాధాన్యం ఇచ్చి, రైళ్ల హాల్ట్‌లు, స్టేషన్ అభివృద్ధి చేపడుతున్నారో ఒడిశా అధికారులకే తెలియాలి. ఇచ్ఛాపురం రైలునిలయం కేంద్రం ఇచ్ఛాపురం నియోజకవర్గంతో పాటు ఒడిశా గోపాల్‌పూర్, చికిటిపేట ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. వారు కూడా తమ ప్రాంత అధికారుల తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. స్థానికులు కోరిన రైళ్లను నిలిపివేస్తూ, స్టేషన్‌ను ఆధునీకరించి, ఆదర్శంగా నిలిపితే, కచ్చితంగా ఆదాయం రెట్టింపవుతుందని ఇచ్ఛాపురం ప్రయాణికులు పేర్కొంటున్నారు. వాస్తవాలను గ్రహించి రైల్వే బోర్డు అధికారులు, వారు స్పందించేలా శ్రీకాకుళం ఎంపీ, ఇచ్ఛాపురం, పలాస ఎమ్మెల్యేలు కృషి చేయాలని సర్వత్రా కోరుతున్నారు.

డెంగీ జ్వరంతో ఉపాధ్యాయుడి మృతి

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మర్రిపాటి జోగారావు డెంగీ జ్వరంతో చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందారు. కంచిలి మండలంలోని తలతంపరకు చెందిన జోగారావు సోంపేట మోడల్‌స్కూల్‌లో తెలుగు పండిట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం తీవ్రమైన జ్వరం రావడంతో సోంపేట ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు డెంగీ లక్షణాలున్నట్లు భావించడంతో వెంటనే విశాఖపట్నం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ ఆదివారం వేకువజామున జోగారావు మృతిచెందినట్లు ఉపాధ్యాయవర్గాలు తెలిపారు. జోగారావు మరణవార్త తెలుసుకున్న యూటీయఫ్, ఏటీయఫ్, పీఆర్టీయూ, అపోటా ఉపాధ్యాయ సంఘాలు, మోడల్‌స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు జోగారావు ఇంటి వద్దకు చేరుకొని కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు.

సేవాసంస్థల తీరు అభినందనీయం

బెజ్జిపుట్టుగ (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : సామాజికరంగంలో సేవాసంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని కేంద్ర మాజీ సహాయ మంత్రి కె.కృపారాణి, మాజీ ఎంపీపీ బి.ప్రకాష్ అన్నారు. బెజ్జిపుట్టుగలో ఆదివారం ఫోరంఫర్‌బెటర్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 1098 పంచాయతీలలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారు వేర్వేరుగా ప్రారంభించారు. ఈసందర్భంగా కృపారాణి మాట్లాడుతూ ప్రస్తుతం మానవాళికి వాతావరణ కాలుష్యంతో సవాల్ ఎదురౌతుందన్నారు. ప్రధానంగా ఇష్టారాజ్యంగా వృక్షాలు తొలగించడంతో మానవ మనుగడకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఈనేపథ్యంలో సామాజిక అవసరాలకు అనుగుణంగా సేవాసంస్థ స్పందించడం అభినందనీయమన్నారు. సంస్థ అధ్యక్షుడు జి.అర్చనప్రసాదరావుతో కలసి మొక్కలు నాటి నీళ్లు పోసారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బి.ప్రకాష్, జ్యోతిబాల దంపతులు మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం ప్రారంభించారు. ఫోరం ఆధ్వర్యంలో ప్రకాష్, జ్యోతిబాల దంపతులను సత్కరించారు. జడ్పీటీసీసభ్యుడు బి.రమేష్, మాజీజడ్పీటీసీసభ్యుడు పి.కృష్ణారావు, సర్పంచి ఎం.కృష్ణారావు, ఏఎంసీ ఉపాధ్యక్షులు ఎస్.వెంకటరమణ, నాయకులు బి.అప్పలరాజు, జి.రామ మూర్తి, పి.కేశవరావు, పి.రాంబాబు, నారాయణస్వామి, బి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలునాటి నీళ్లు పోస్తున్న కేంద్ర మాజీ సహాయమంత్రి కృపారాణి

ఇచ్ఛాపురం అంటే ప్రత్యేక అభిమానం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం ప్రజలు తనను చక్కగా ఆదరిస్తుంటారని, ఇచ్ఛాపురానికి ఎంతోరుణపడి ఉన్నానని కేంద్ర మాజీ సహాయ మంత్రి డా.కిల్లి కృపారాణి పేర్కొన్నారు. ఆదివారం ఇచ్ఛాపురం సూపర్‌బజార్ అధ్యక్షులు కొండ శంకరరెడ్డి ఇంట జరిగిన శుభకార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మాజీమంత్రి, స్థానిక నాయకులతో మాటామంతి కలిపారు. పార్టీలకతీతంగా అందరు నాయకులతో ఆమె మాట్లాడి, వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. బెల్లుపడకు తన భర్త డా.రామ్మోహనరావుతో కలసి వచ్చిన డా.కృపారాణిని స్థానికులు ఆదరించారు. శంకరరెడ్డి కుమార్తె రోషిణిని ఆమె ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, రాష్ట్ర ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు, ఆంధ్రాబ్యాంకు మాజీ డైరెక్టర్ ప్రకాష్, డా.నర్తు శేషగిరి, ఎంపీపీ దక్కత డిల్లీరావు, జడ్పీటీసీ సభ్యులు అంబటి లింగరాజురెడ్డి, ఏఎంసీ అధ్యక్షులు సాడి సహదేవురెడ్డి, కవిటి సర్పంచి పాండవ శేఖర్, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి తులసీదాసురెడ్డి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పట్టణంలో అడవిపంది బీభత్సం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం పట్టణం ఆసుపత్రిమార్గం యు కాంప్లెక్స్‌లోని క్షౌరశాలలోకి దూరిన ఓ అడవిపంది బీభత్సం సృష్టించింది. ఆదివారం రాత్రి కమల్ సెలూన్‌లో క్షురకుడు లక్ష్మణరావుతో పాటు మరో ఇద్దరు కూర్చున్నారు. ఇంతలో ఓ అడవిపంది పిల్ల లోపలకు దూరి గలాటా చేసింది. కుర్చీలు, బల్లల మీదుగా అది గెంతడంతో క్షౌరశాలలోని అద్దాలన్నీ ధ్వంసమయ్యాయి. దాని రాకతోనే లోపల ఉన్న ముగ్గురూ బయటకు పరుగులుపెట్టారు. బయటవారు కేకలు వేయడంతో అది దుకాణం నుంచి బయటకు వచ్చి, ఎదురుగా ఉన్న వక్ఫ్‌బోర్డు ఖాళీ స్థలం మీదుగా చెరువువైపు పరుగులు తీసింది. ఆదివారం నాటి సంఘటనలో ఎవరికీ హాని జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికైనా పురపాలక సంఘ అధికారులు స్పందించి, పందుల నివారణకు చర్యలు చేపట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.



ధ్వంసమైన క్షౌరశాల

ఇచ్ఛాపురం

తెరపై సినిమాలు

- **ఇచ్ఛాపురం :** ఎల్‌మార్క్స్ సినిమా (శ్రీమణికంఠ), వివేకం, పూర్ణ - లై
- **సోంపేట :** శ్రీనివాస - జయజానకినాయక, శివ - వి.ఐ.పి.2
- **కవిటి :** మహలక్ష్మి - వివేకం, అశోక్ - నేనేరాజు.. నేనే మంత్రి

-న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఏకదంతాయ... బహురూపాయ..!

వైభవంగా వినాయక ఉత్సవాలు



జగతిలో మహిళలు సామూహిక పూజలు

కవిటిగ్రామీణం, కవిటి, న్యూస్‌టుడే : వినాయక నవ రాత్రి ఉత్సవాలు మండలంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. కవిటి, దుగానపుట్టుగ, కపాసుకుద్ది, వై.జి.పుట్టుగ, రాజపురం, కొత్తపుట్టుగ గ్రామాలలో భక్తులు విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. జగతి, జల్లుపుట్టుగలలో మహిళలు సామూహిక కుంకుమపూజలు చేశారు. అనంతరం భజనలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సోంపేట, న్యూస్‌టుడే: వినాయక నవరాత్రి ఉత్సవాలు వాడవాడలా ఉల్లాసంగా జరుగుతున్నాయి. సోంపేట, బారువ, జింకిభద్ర, కొర్లాం, మామిడిపల్లి ప్రాంతాలలో ఏర్పాటుచేసిన పందిళ్ల వద్ద ప్రత్యేక పూజలతో పాటు నృత్య, పాటలు, ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. జింకిభద్రలో గణపతి మండపాలలో తయారుచేసిన సెట్‌లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

సోంపేట : మధుర గణపతి ఆలయంలో వినాయకచవితి ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మధుర గణపతి యువజన సంఘం ఆధ్వర్యంలో యువత ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యపోటీలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధనలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఇక్కడ ఏర్పాటచేసిన లడ్డూ ప్రసాదం రూ. 3,500లకు శ్రీనుసాహు దక్కించుకున్నారు.

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: కోరిన విద్యలకెల్లా.. నొజ్జయై కరుణించే గణపతిని ఆ చిన్నారులు కలములతోనే అర్చించారు. ఆదివారం ముడియావీధిలో సిద్ధిగణపతి పూజా మండపంలో ఈ ప్రత్యేక పూజలు జరిగాయి. ఆ ప్రాంతంలోని విద్యార్థుల కోసం కమిటీ సభ్యులు 108 కలాలతో గణపతి అష్టోత్తర పూజలను వేడుకగా జరిపారు. ఈ పూజలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రసాదంగా కలాలను అందించారు. ఈదుపురం దల్లివీధిలో సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. 108 మంది మహిళలు కుంకుమ పూజలలో పాల్గొనగా, కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.



జింకిభద్రలో గణపతి మండపంలో ఆకట్టుకుంటున్న అలంకరణ



ఈదుపురంలో సామూహిక కుంకుమ పూజలు



బి.జి.పుట్టుగలో వినాయకుడు



నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులు



సోంపేట శ్రీశయనవీధిలో..



చిన్నారుల కోసం కలములతో గణపతికి అర్చన



ఉపాధ్యాయురాలు లక్ష్మిని సన్మానిస్తున్న గ్రామస్థులు, యువజన సంఘ ప్రతినిధులు

మదర్‌థెరిసా ఆశయసాధనకు కృషి చేద్దాం

బెంకిలి (సోంపేట), న్యూస్‌టుడే: మదర్‌థెరిసా ఆశయసాధనకు కృషి చేద్దామని మదర్‌థెరీసా యువజన సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివారం బెంకిలిలో మదర్‌థెరిసా యువజన సంఘం ఆధ్వర్యంలో థెరిసా జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి బి.మోహనరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబూరావు, ఉపాధ్యాయులు జోగారావు, సంఘం ప్రతినిధులు బి.షణ్ముఖరావు, హరికృష్ణ, ప్రేమ్‌నాథ్, రామారావు మదర్‌థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బెంకిలి ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై బూరగాం వెళ్లిన ఉపాధ్యాయురాలు వై.లక్ష్మిని ఘనంగా సన్మానించారు.

నిరుపేదలకు దుస్తుల పంపిణీ

బుడ్డెపుపేట (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: యువసూర్య ఛారిటబుల్ ట్రస్టు వార్షికోత్సవంతో పాటు మదర్‌థెరిసా జయంతిని పురస్కరించుకొని నిరుపేదలకు సేవాసహాయ కార్యక్రమాలను చేపట్టామని సంస్థ అధ్యక్షులు ఎం.రాంబాబు తెలిపారు. ఆదివారం బుడ్డెపుపేట, తోటూరు, రత్తకన్నలలో నిరుపేద మహిళలు 40 మందికి చీరలు, ఒక్కొక్కరికి 10కిలోల చొప్పున బియ్యం అందించారు. అలానే ఈ మూడు ప్రాంతాలలోనూ 30 మొక్కలను నాటి, వాటికి కంచెలను నిర్మించారు. బుడ్డెపుపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీ ప్రసాద్, సంస్థ సభ్యులు జి.సోమేశ్వరరావు, జి.తులసీరావు, సుగ్గు ప్రేమ్‌కుమార్, రామారావు, ధర్మవరపు తులసీరావు, కె.కృష్ణ, నూకయ్య, వాసు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఫోర్జరీగాళ్లను గుర్తించి శిక్షించండి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: తన పేరిట ఫోర్జరీ లేఖను సృష్టించి, సంఘంలో గౌరవమర్యాదలు ఉన్న వ్యక్తులపై బురదజల్లే ప్రయత్నం చేసిన నేరగాళ్లను గుర్తించి, వారిని శిక్షించాలని హిందూ ధార్మిక సేవాసంస్థ అధ్యక్షులు స్వామి బాలబ్రహ్మానంద సరస్వతి కోరారు. ఓ మతానికి చెందిన ప్రచారకుడు తమ మత దేవుళ్లను కించపరుస్తూ, ఫేస్‌బుక్‌లో పెట్టిన పోస్టులపై సంస్థ తరపున పోలీసులకు ఫిర్యాదు చేశామని గుర్తించారు. ఈనేపథ్యంలో దుండగులు హిందూ సేవకులు, పోలీసులపై తన పేరిట విమర్శలు చేస్తూ లేఖను సృష్టించారని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై పోలీసులు స్పందించి, ఆ వ్యక్తులను గుర్తించి, సమాజానికి తెలియజేయాలని ఆయన కోరారు.

గుడియా వర్గాలకు సహకార రుణాలు అందించాలి

సోంపేట, న్యూస్‌టుడే: గుడియా కులస్థులను ఓబీసీ జాబితాలో చేర్చినప్పటికీ ఎలాంటి సదుపాయాలు అందడం లేదని, ఎక్కువ మంది తమ కులవృత్తితోనే జీవనోపాధి సాగిస్తున్నందున ఇతర కులవృత్తుల వారికి అందజేసిన మాదిరిగా గుడియా వర్గాలకు సహకార సంఘాల ద్వారా రుణాలు మంజూరుచేయాలని మండల మధురకుల గుడియా సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుడియా లక్ష్మినారాయణసాహు కోరారు. ఆదివారం మధుర గణపతి ఆలయంలో ప్రధాన కార్యదర్శి నాగేంద్రసాహు అధ్యక్షతన జరిగిన సమావేశంలో లక్ష్మినారాయణ మాట్లాడుతూ గుడియా కులస్థులను ఓబీసీ జాబితాలో చేర్చి రెండేళ్లకావస్తున్నా ఎలాంటి సదుపాయాలు పొందడం లేదన్నారు. 80శాతం మంది కులవృత్తి ద్వారానే జీవిస్తున్నందున సహకార సంఘాల ద్వారా రుణాలు మంజూరుచేస్తే ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు హరికృష్ణ, ఉమామహేశ్వరరావు, రామ్‌కుమార్, ఢిల్లీ బెహర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మినారాయణసాహు

నెరవేరిన అన్నదాతల చిరకాల వాంఛ

❖ ఇచ్ఛాపురం మండలానికీ ఎత్తిపోతల నీరు ❖ ఫలించిన ఎమ్మెల్యే డా.అశోక్ కృషి

ఈదుపురం, కొఠారి (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: ఎన్నోఏళ్లుగా ఇచ్ఛాపురం మండల అన్నదాతలు ఎదురుచూస్తున్న ఎత్తిపోతల పథకం నీరు ఎట్టికేలకు పంట భూములకు చేరుతోంది. గతేడాది రూ. 39లక్షల ప్రత్యేక నిధులు రప్పించిన ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా.బెందాళం అశోక్ కృషితో రైతుల కష్టాలు గట్టెక్కాయి. ఈదుపురం ఎత్తిపోతల పథకం ద్వారా ఈదుపురం, కొఠారి, పూర్ణాటకం, పత్రిపుట్టుగ, ధర్మపురం ప్రాంతాలలోని పంటభూములకు సాగునీరు అందించే ప్రక్రియను ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. స్టేజ్ 1 నుంచి గొట్టాల అమరిక ద్వారా తొలుత 8 ఎకరాలకు సాగునీరు అందించారు. అది విజయవంతం కావడంతో వాటిని కొనసాగిస్తారు. అయితే 1200 ఎకరాలకు సాగునీరు, 18 గ్రామాలకు తాగునీరందించే లక్ష్యంతో 1994లో ప్రారంభించిన ఈ పథకం దాదాపు 15ఏళ్లు మూలనే పడివుంది. తొలుత కొంత నీరందించినా, గొట్టాలు నాసిరకం కావడంతో ఎక్కడికక్కడ పగిలిపోయాయి. తాజాగా అన్ని గొట్టాలను మార్పుచేశారు. విద్యుత్తు సరఫరాను మెరుగుపరిచారు. ఇది ఈదుపురం ఎత్తిపోతల పథకమే అయినా, తొలుత ఈదుపురం పరిధిలోని పంట భూములకు నీరందించే ప్రతిపాదనలు చేయలేదు. దాంతో ఈదుపురం రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాజా మార్పులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే డా.అశోక్ ఈదుపురంతో పాటు ధర్మపురం వరకు సాగునీరందించేలా మార్పులు చేయడంతో ఈ ప్రాంతాల వారు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఈ నీరు కవిటి మండలంలోని భైరిపురం, రాజపురం ప్రాంతాలకూ అందుతోంది. ప్రస్తుతం సుమారు 600 ఎకరాలకే సాగునీరు లభిస్తోందని, పూర్తిస్థాయిలో నీరందించేలా చర్యలు చేపట్టాలని ఇచ్ఛాపురం, కవిటి మండలాల రైతులు ఎమ్మెల్యే డా.అశోక్‌ను కోరుతున్నారు. సాగునీరందడంతో హర్షం వ్యక్తంచేసిన వారిలో ఎఎంసీ అధ్యక్షులు సాడి సహదేవురెడ్డి, దుక్కభీమారావు, దేవరాజు, యాదవరాదు, గంగయ్య, లోకనాథం, భాస్కర్, ధర్మరాజు తదితరులు ఉన్నారు.



ఎత్తిపోతల పథకం ద్వారా విడుదలయిన నీరు

సేవలతోనే గుర్తింపు



ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న గ్రామస్థులు

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : ఉద్యోగి విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని మండల విద్యాశాఖాధికారి ధనుంజయమజ్జి అన్నారు. బొగిడియాపుట్టుగలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న బల్లెడ.రవిని గ్రామస్థులు, యువజన సంఘం సభ్యులు సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు బి.లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సేవలు కొనియాడారు. దుశ్శాలువా కప్పి, జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఎం.కృష్ణారావు, అతిథులు త్రిలోచన, రంగారావు, రాజబాబు, డిల్లి బిసాయి తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

JOBS

Server Admins -2 Posts (Visakhapatnam) 2 years experience (MSCE and VM VARE Certified), Desktop Engineers- 5 Posts (Visakhapatnam/ Vizianagaram) Freshers/ experienced, Electricians/ CCTV Technicians: 2 Posts 1-Year experience, Monitors and Mobile Technicians: 2 Posts (VZM) 2 Years experience, Inverters and UPS: 2 Posts (VZM) 1- Year experience, Co-Ordinator-1 Post (VZM) Min 2 years experience Handling Service Division in Multiple areas. Contact 8332077777/ 7729994635, Email: careers@serviceat365.com

శ్రీకాకుళంలో ISI గుర్తు కలిగిన వాటర్ కంపెనీలో పనిచేయుటకు ఆడవారు మరియు మగవారు కావలెను. టాటా ఏస్ డ్రైవర్ కావలెను. వివరములకు సంప్రదించండి. Ph: 9246633764.

శ్రీరామ్ లైఫ్ఇన్సూరెన్స్ బ్రాంచిలో పనిచేయుటకు ఆఫీస్ బోయ్ కావలెను. జీతం 4000/- మరియు D.O.S, BDE's కావలెను. వయస్సు: 35 సం॥ నుండి 60. జీతం: 5000/-, 12,500 + T.A, DA ఇంటర్వ్యూ తేది: 29-8-2017 ఉ॥గ॥ 10 నుండి మ॥ 3 వరకు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, Opp: ధర్మాన TVS షోరూం, న్యూబ్రిడ్జ్ రోడ్, శ్రీకాకుళం. 9441622775, 08942-222280.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Bitcoin & Forex Trading Good Investment Plans Done By in Your Account Only Monthly Returns (100% Security) ✆ 8074404163.

Earn Hand Full Income With Reputed Publishers Marketing IIT Foundation Books To School. ✆ 8520024576 / 9393666614

థర్మాకోల్ & పేపర్ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కం॥, వైజాగ్. ✆ 77940 62711.

ప్లాస్టిక్ పరిశ్రమ: మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. బాలాజీ ఎం॥ప్రై॥, ✆ 90526 01493.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 95818 75105.

సత్యదేవ- ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 77995 01966.

WANTED

కొత్తగా ప్రవేశపెట్టిన వాటర్ ప్యూరిఫైర్ ఎల్రిక్ లేప్- ఎయిర్ ప్యూరిఫైర్ సేల్ చేయుటకు అర్హత- కంప్యూటర్ నాలెడ్జి కలిగిన ఏజెంట్స్ కావలెను. ✆ 9866088374, 9505378005.

HEALTH CARE

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

REAL ESTATE

కమర్షియల్ ఫ్లోర్స్ 2660 Sft., & 3 BHK ఫ్లాట్స్, శ్రీకాకుళంటౌన్, పాలకొండరోడ్డు, 7రోడ్ల జం॥ దగ్గర యాక్సస్ బ్యాంకు పక్కన అమ్మకమునకు కలవు. సం॥ 8522908528, 8897020105.

LAND FOR SALE

శ్రీకాకుళంనకు అతిసమీపంలో శ్రీకూర్మంకు 1 KM దరి తారురోడ్డు దగ్గర 3 1/2 ఎకరాల మామిడి, జీడి మామిడి & రేకు చెట్లు గల కమర్షియల్ మెట్టు భూమి అమ్మకమునకు కలదు. సం॥ సెల్: 9490132341.

PLOT FOR SALE

శ్రీకాకుళంటౌన్ నవభారత్ జంక్షన్, కురమయ్యపేట వద్ద ఆదిత్య టౌన్షిప్, అప్రూవల్ లేఅవుట్, ప్లాట్ నెం. 206 45x30 కొలత, 3 సెం॥ల స్థలం అమ్మబడును. సెంటు 2 లక్షలు. Con: 9441259762, 9948819836.

విశాఖనగరానికి సమీపంలో మలబార్ & శ్రీగంధం "ప్లాంటేషన్" కేవలం 10 సం॥ 240 చ॥గ॥ ప్లాట్ సుమారు కోటి రూ॥ ఆదాయం & ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకం. 9640178437, 7337513338.

JOBS

PRO's & Receptionists (F) for a Rep. Multi Speciality Hospital Min. 2 Yrs. Exp. in Medical Field. 8179253818, 9515965454.

Dentists (Exp, Freshers) required to work at Corporate Dental Hospital with its 11 Branches in Costal Andhra. Salary and free implant course. 8142381021.

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్చేయుటకు సూ॥వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీంలీడర్స్, ఇంచార్జెస్, రిసెప్షనిస్టు కావలెను. జీ: 13,000 + OT + రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9949781897

బ్రాండెడ్ మొబైల్స్ను మార్కెటింగ్ చేయుటకు అనుభవంగల ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఇంటర్, 30 సం॥ల లోపు వయస్సు. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥: 8919665506 శ్రీకాకుళం.

కొత్తగా ప్రారంభించిన కంపెనీలో పనిచేయుటకు హెల్పర్స్, టీమ్ లీడర్స్, సూపర్వైజర్స్, ఆపరేటర్స్ కావలెను. జీతం:16,000, OT కలదు. బోనస్ 2000, రూం+ భోజనం ఫ్రీ. Cell: 86881 38695.

ST, SC, BC నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు, 3 నెలలపాటు ఉచిత భోజనం & హాస్టల్ సదుపాయం కలదు. ఎలక్ట్రికల్, కంప్యూటర్స్, ఇంగ్లీష్లో ట్రైనింగ్ఇస్తూ జాబ్స్ ఇవ్వబడును. Ph: 7013642382, 9494928364.

హైదరాబాద్లో ముసలివారికి, మంచాన ఉన్నవారికి సేవలు చేయుటకు స్త్రీ/పులు కావలెను. భోజనం + వసతి + జీతం. ✆ 91216 39596, 90630 10428.

జెమ్స్ హాస్పిటల్ రాగోలు నందు మండలాలవారీగా పనిచేయుటకు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్స్ & ఏరియా మేనేజర్స్ కావలెను. జీతం 6000/- to 10,000/- + TA+ DA. Q: ఇంటర్ ఆపైన, 2 వీలర్ మస్ట్. సం॥ 7680945347, 7337362536.

ప్రముఖ స్వీటుషాపు విశాఖపట్నంలో పనిచేయుటకు సేల్స్ Man's హెల్పర్స్, అసిస్టెంట్ స్వీటు మాష్టర్లు & ఆఫీసుబాయ్స్, క్యాషియర్స్ కావలెను. (పురుషులు మాత్రమే) Ph : 7032521815,

వైజాగ్సిటీలో 18 సం॥ దాటిన SC, ST అబ్బాయిలకు అన్ని కేటగిరీలకు అమ్మాయిలకు కంప్యూటర్, టైపు, ఇంగ్లీషు నేర్పి ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. నో ఫీజు. 7702855999.

పలాసలో కొత్తగా ప్రారంభించబడిన సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కలవు. 32 మంది S/F Age: 24 సం॥లోపు (10th P/F) జీతం: 6000+ 18,000 రూమ్ ఫ్రీ+ భోజనం సౌకర్యం కలదు. 7661049458.

10th, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగిన వారికి ఫైర్ & సేఫ్టీనందు డిప్లమో కోర్సులకు శిక్షణ ఇచ్చి & ప్లేస్మెంట్ కూడా కల్పించబడును. సం॥ 9912293344, 7386006676.

వైజాగ్/ విజయవాడ/ గుంటూరు/ చిత్తూరు MNC కం॥లో "మెయింటినెన్"లో పనిచేయుటకు BEటెక్/ డిప్లమో/ ITI (ఎలక్ట్రికల్)వారు 10 బాయ్స్ కావలెను. జీ: 10వేలు. పరవాడ ఫార్మా కం॥ కొరకు B.Sc./ MSc., కెమిస్ట్రీ బాయ్స్ కావలెను. జీ: 10వేలు. రిసెప్షన్, కం॥ ఆపరేటర్స్, సెక్యూరిటి గార్డ్స్ కూడా. #శ్రీరామ్ జాబ్ కన్సల్టెన్సీ ✆ 7036702677, 8367025593.

ఉద్యోగమేళ SKLM, VZM ప్రముఖ సంస్థలో ఉద్యోగాలు, అర్హత 10, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం శిక్షణా కాలంలో 5 వేలు. తరువాత 20 వేలు. ఇంటర్వ్యూ ఈరోజు, రేపు. సం॥ 9849553548.

SECURITY GUARDS

వైజాగ్లో స్టీల్ప్లాంట్, షిప్యార్డు, RK బీచ్, & సాఫ్ట్వేర్ కం॥లో పని కొరకు "సెక్యూరిటీగార్డు" 10th పాస్, ఫెయిల్ జీతం: 15,000, 18,000 రూము భోజనం కలదు. Ph: 70953 09700 "వైజాగ్".

WANTED DEALERS

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ అధ్యక్షుడు నటుకుల సుబ్బారావు మృతి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్టుడే: జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వఅధ్యక్షులు, ప్రముఖ వ్యాపారవేత్త నటుకుల వేంకటసుబ్బారావు ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. శ్రీకాకుళం నగరంలోని న్యూకాలనీలో ఉంటున్న ఎన్.వి. సుబ్బారావు సుమారు దశాబ్ద కాలం పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులుగా సేవలందించారు. సంచార గ్రంథాలయాలను స్థాపించి గ్రంథాలయాలు అభివృద్ధికి కృషి చేశారు. దివంగత ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మండలాల్లో శాఖా గ్రంథాలయాలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర వహించారు. రాష్ట్ర గ్రంథాలయ సంఘం సభ్యుడిగా, ప్రెస్క్లబ్ సభ్యుడిగా సేవలందించారు. గొర్లె శ్రీరాములునాయుడి ప్రియశిష్యుడిగా, పూర్వ ముఖ్యమంత్రులు మర్రి చెన్నారెడ్డి, నాదెండ్ల భాస్కరరావుల మిత్రుడుగా, తంగి సత్యనారాయణ వంటి వారికి సన్నిహితులుగా సుపరిచితులు. జ్ఞానపీఠ శ్రీవేంకటేశ్వర ఇంజినీరింగు కంపెనీ వ్యవస్థాపకులుగా, వ్యాపారవేత్తగా జిల్లాలో పేరుపొందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. శ్రీవేంకటేశ్వర ఇంజినీరింగు కంపెనీ అధినేత, రోటరీక్లబ్ ఆఫ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు నటుకుల మోహన్ రెండో కుమారుడు. సోమవారం ఉదయం డే అండ్ నైట్ కూడలి దరి రోటరీ స్వర్గధామంలో అంత్యక్రియలు చేయనున్నారు. వేంకట సుబ్బారావు మృతి పట్ల పలువురు సంతాపం ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు, శాసనసభ్యురాలు గుండలక్ష్మీదేవి, నగర డీఎస్పీ భార్గవరావునాయుడు, కింజరాపు హరివరప్రసాద్, వ్యాపారవేత్త వరదా కొండబాబు, రోటేరియన్ గోపాలరావు, డా.కొంచాడ సోమేశ్వరరావు, మైలపిల్లి సూరిబాబులు కుటుంబసభ్యులకు సానుభూతి, ప్రగాఢసంతాపం తెలియజేశారు.



నటుకుల వేంకటసుబ్బారావు (దాచిన చిత్రం)

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మల్లేశ్వరరావు

గుజరాతీపేట (శ్రీకాకుళం), న్యూస్టుడే: జిల్లాలో విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు దాకోజు వెంకటరావు, గౌరవాధ్యక్షుడు యదుకేశ్వరపు మల్లేశ్వరరావు అన్నారు. ఆదివారం శ్రీకాకుళంలోని ఇల్లీసుపురంలో గల విశ్రాంత ఉద్యగుల భవనంలో సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎ.వేణుగోపాలరావు, కోశాధికారిగా కుప్పిలి బ్రహ్మజీ, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎ.కోదండరామకృష్ణ, ఉపాధ్యక్షులుగా టేకి వీరభద్రాచారి, కొత్తపల్లి దయానంద కుమార్, సహాయ కార్యదర్శులుగా బి. భాస్కరరావు, ఎం.చంద్రమౌళీశ్వరరావు, కన్వీనర్లుగా ఎస్.సంజీవరావు, ఎస్.లక్ష్మణరావు, పి.బాబూరావు, వివాహ వేదిక కన్వీనర్లుగా పొట్నూరు శ్రీనివాసరావు, పట్నాల శ్రీనివాసరావు, మహిళా కన్వీనర్గా కోటిపల్లి స్రవంతితో పాటు మరికొంత మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

స.హ.చట్టం అమలుతోనే సుపరిపాలన

శ్రీకాకుళం సాంస్కృతికం, పాతశ్రీకాకుళం, న్యూస్టుడే: సామాన్యుని చేతికి సంక్షేమ ఫలాలు అందేలా రాజ్యాంగం ప్రసాదించిన సమాచార హక్కు చట్టం సక్రమంగా అమలైనప్పుడే ప్రజాస్వామ్యబద్ధమైన సుపరిపాలన సాధ్యమని సమాచారహక్కు ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు శీలం నాగార్జున అన్నారు. శ్రీకాకుళం నగరంలోని విద్యాధరి బి.ఇడి. కళాశాలలో ఆదివారం నిర్వహించిన ఐక్యవేదిక జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐక్యవేదిక ఉత్తరాంధ్ర సమన్వయకర్త పుట్టా గంగయ్య మాట్లాడుతూ గ్రామస్థాయిలో సచివాలయం కేంద్రంగా గ్రామసభలు విజయవంతం అవ్వాలని, అందుకు స.హ.చట్టం కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలన్నారు. ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సీపాన గోవిందరావు అధ్యక్షత వహించగా, రాష్ట్ర కార్యదర్శి బాడాన దేవభూషణరావు ఐక్యవేదిక మండల కమిటీలను ప్రకటించారు. ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జె.శ్రీనివాసరావు నివేదిక సమర్పించగా, ఉపాధ్యక్షుడు సోపింటి జగదీష్, మీడియా ఇన్ఛార్జి మందపల్లి రామకృష్ణారావు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీలం నాగార్జున

ఉమ్మడి సర్వీసు రూల్స్తో పదోన్నతులు కల్పించాలి

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్టుడే: ఉమ్మడి సర్వీసు నిబంధనలతో జూనియర్ అధ్యాపకులు, డైట్ అధ్యాపకులు, ఉప విద్యాశాఖాదికారి తదితర పోస్టులకు పదోన్నతులను ఇవ్వాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్ తదితర పోస్టులకు నెలవారీ పదోన్నతులు చేపట్టాలన్నారు. శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు రెడ్డి మోహనరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి సర్వీసు నిబంధనల్లో గిరిజన సంక్షేమ, మున్సిపల్ ఉపాధ్యాయులను చేర్చాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు 1న విజయవాడలో జరిగే మిలీనియం మార్చ్ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బదిలీల కౌన్సెలింగ్లో జరిగిన అక్రమాలపై రాష్ట్ర విద్యాశాఖ సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని, పనిచేస్తున్న పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని కోరారు. విద్యా వికాస ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి రవీంద్ర, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు ఎస్.కిశోర్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రామలక్ష్మి, జిల్లా గౌరవ అధ్యక్షుడు కె.కామేశ్వరరావు, కోశాధికారి పి.అప్పారావు, జిల్లా సహాధ్యక్షులు బి.శ్రీరామ్మూర్తి, ఎం.వాగ్దేవి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వెంకటేశ్వరరావు

ఆదిత్యునికి ప్రముఖుల పూజలు

అరసవల్లి, న్యూస్టుడే: అరసవల్లి సూర్యనారాయణస్వామిని పలువురు ప్రముఖులు ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించినవారిలో విజయనగరం జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ దంపతులు, శ్రీకాకుళం ఎస్పీ త్రివిక్రమవర్మ దంపతులు, జేసీ చక్రధరబాబు దంపతులు ఉన్నారు. ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ప్రత్యేకపూజలు చేశారు. సూర్యనమస్కారాలు, కిరణాలు, ఆలయ విశిష్టతను తెలియజేశారు. అనివెట్టి మండపంలో అర్చకులు ఆశీర్వదించారు.





ఎస్పీ త్రివిక్రమవర్మ, జేసీ చక్రధరబాబులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

విద్యార్థి పోలీసులు!

● సామాజిక అధికారులుగా సేవలు ● నాలుగు రకాల విధుల్లో సహకారం

వారు విద్యార్థులు. విద్యార్జనే లక్ష్యంగా అహరహం శ్రమిస్తారు. కానీ, అంతటికే పరిమితం కాదు. ఖాళీ సమయాల్లో సమాజ సేవకు సై అంటున్నారు. అది కూడా సామాజిక పోలీసు అధికారులుగా. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక పోలీసు అధికారి (కమ్యూనిటీ పోలీస్ ఆఫీసర్) పేరుతో ప్రజా భాగస్వామ్యం కోసం కొత్త విధానాన్ని పోలీసు శాఖ అమలులోకి తీసుకువచ్చింది. ఇందులో పాల్గొనేందుకు జిల్లాలో విద్యార్థులు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు.



శిక్షణ పొందుతున్న విద్యార్థులు

న్యూస్‌టుడే- కలెక్టరేట్ (శ్రీకాకుళం), అరసవల్లి

సామాజిక పోలీసు అధికారి (సీపీవో) విధానంలో పోలీసుశాఖతో కలిసి విద్యార్థులు ప్రజాసేవ చేసేందుకు సిద్ధమవుతున్నారు. సుమారు 550 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారికి విధులు, చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి జిల్లా పోలీసు అధికారులు ఇప్పటికే సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించారు. సీపీవో విధానం జిల్లాలో తొలి విడతగా శ్రీకాకుళం నగరంతో పాటు కాశీబుగ్గ, ఇచ్ఛాపురం పట్టణాల్లో అమలు చేసేందుకు పోలీసు శాఖ సన్నద్ధమవుతోంది. ఈ విధానంలో చేరే విద్యార్థులకు పలు బాధ్యతలు అప్పగించనున్నారు. ప్రధాన కేంద్రాల్లో ఈ విధానం విజయవంతమైతే మండల స్థాయిలోనూ అమలు చేయనున్నారు.

ఇవీ బాధ్యతలు..

- ప్రధానంగా నాలుగు రకాల సేవలను విద్యార్థులు అందించనున్నారు. నగర, జాతీయ రహదారులపై ట్రాఫిక్ నియంత్రణ, రాత్రి వేళల్లో విధులు, పోలీసు ఠాణాల్లో రిసెప్షనిస్టులుగా వీరు విధులను నిర్వహించాల్సి ఉంటుంది.
- ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి దూరప్రాంతాలకు వెళ్లినపుడు సంబంధిత పోలీసు స్టేషన్ సమాచారం అందిస్తే అక్కడికి సీపీవోలను పంపిస్తారు. వారినుంచి వివరాలను సేకరించి సంబంధిత పోలీసు స్టేషనకు అందిస్తారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ ఇళ్ల పరిసర ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తారు. వీధుల్లో 60 ఏళ్లకు పైబడిన వృద్ధులను గుర్తించి వారికి సీపీవోలు తమ ఫోన్ నెంబరు ఇస్తారు. తద్వారా అత్యవసర సమయాల్లో ఫోన్ ద్వారా సమాచారం అందించేందుకు వీలవుతుంది.
- పండగలు, ఇతర ముఖ్య దినాల్లో సీపీవోల సేవలను వినియోగిస్తారు. ఇందుకు విద్యార్థులు చదువును పక్కనపెట్టి రానవసరం లేదు. ఖాళీ సమయంలో తమ సేవలను అందిస్తే సరిపోతుంది.



మంచి అవకాశం

కమ్యూనిటీ పోలీసింగ్ ఆసక్తికరంగా ఉంది. సమాజ సేవలో భాగస్వామ్యం కావడం.. చెడును నివారించేందుకు ఇది చక్కని అవకాశం. అందుకే ఈ విధానం ద్వారా సేవ చేసేందుకు ముందుకు వచ్చాను.

-ఎం.నిఖిల్‌ప్రసాద్, సీబీజడ్ ప్రథమ సంవత్సరం, గాయత్రీ కళాశాల



నా వంతు బాధ్యతను నిర్వర్తిస్తా

ఈ విధానంలో సేవ చేయడానికి శిక్షణ తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది. సమాజానికి నా వంతు బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తా. నా జీవితంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.

-వి.సంధ్య, ఎంపీసీఎస్ తృతీయ సంవత్సరం, గాయత్రీ కళాశాల



నవ సమాజానికి నాంది

కమ్యూనిటీ పోలీసింగ్ విధానం వల్ల కొత్త సమాజం రూపుదిద్దుకోవడానికి నాంది పలుకుతుంది. మాలాంటి వారు పోలీసు శాఖ గురించి తెలుసుకోవడానికి ఇది మంచి వేదిక. పోలీస్ శాఖలో వివిధ అంశాల గురించి పూర్తి స్థాయిలో తెలుస్తుంది.

-ఎస్.యామిని, ఎంపీసీ తృతీయ సంవత్సరం, గాయత్రీ కళాశాల

సమాజ సేవలో విద్యార్థులు ముందుండాలి



విద్యార్థులు సామాజిక సేవలో తమ వంతుగా పాల్గొనాలి. పోలీసు శాఖ ఇందుకు మంచి అవకాశం కల్పించింది. విద్యార్థి దశ నుంచే సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించడం, వారిలో సేవాభావం పెంపొందించడం శుభ పరిణామం.

-డా.పులఖండం శ్రీనివాసరావు, ప్రిన్సిపల్, గాయత్రి కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్

విద్యార్థుల భాగస్వామ్యం అభినందనీయం



పోలీసు శాఖలో విపరీతమైన పని ఉంటుంది. నిరంతరం ప్రజలతో మమేకమై శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పోలీసులు నిర్విరామంగా శ్రమిస్తుంటారు. ఈ నేపథ్యంలో సమాజంలో వివిధ వర్గాల ప్రజలకు సేవలు అందించేందుకు విద్యార్థులను భాగస్వామ్యం చేయడం అభినందనీయం. మా విద్యాసంస్థల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావడం మంచి పరిణామం. విద్యార్థులకు ఈ తరహా అవకాశం రావడం కూడా వారి అదృష్టమే.

-జి.వి.స్వామినాయుడు, గురజాడ విద్యాసంస్థల అధినేత

పోలీసులకు తోడుగా



నేరాల నివారణలో నగరం, పట్టణాల్లోనూ, శివారు ప్రాంతాల్లో విద్యార్థుల సేవలను వినియోగిస్తాం. పోలీసులకు క్షేత్రస్థాయిలో సహకారం అందించడం వల్ల కేసుల పరిష్కారం కూడా వేగవంతం అవడానికి వీలుపడుతుంది. పోలీసులతో పాటు విద్యార్థులు కూడా బాధ్యతలు నిర్వర్తించడం వల్ల మరింత మెరుగైన సేవలను అందించవచ్చు.

-త్రివిక్రమ వర్మ, జిల్లా ఎస్పీ

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం పేద ఆర్యవైశ్య కుటుంబీకుల అభ్యున్నతికి కృషి చేయనున్నట్లు ఆర్యవైశ్య హక్కుల సాధన కమిటీ జిల్లా శాఖ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ తెలిపారు. నగరంలో పేర్లవారి వీధిలో ఆవోపా కార్యాలయంలో ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు హామీ ఇచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా కమిటీ తరఫున ముఖ్యమంత్రికి, పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర మంత్రులకు అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. సంస్థ కార్యదర్శి పి.వేంకటేష్, కోశాధికారి బి.సత్యమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.వి.రామకృష్ణారావు, కె.సాయిప్రశాంత్ కుమార్, నటుకుల మోహన్, పి.సాయిరాం, జిల్లా కార్యవర్గం సభ్యులు, జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. అంతకు ముందు బత్తుల శ్రీనివాస్ కేక్ కోసి ధన్యవాదాలు తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

నేడు ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల కౌన్సెలింగ్

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు, తత్సమాన ఉపాధ్యాయులకు ఈ నెల 28న (సోమవారం) ప్రధానోపాధ్యాయ పదోన్నతుల కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఆబోతుల ప్రభాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 19 ప్రధానోపాధ్యాయ ఖాళీలకు సంబంధించి నేడు ఉదయం 12 గంటలకు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. డీఈవో వెబ్‌సైట్‌లో పొందుపరచిన జాబితాలో ఉపాధ్యాయులు తమ ధ్రువపత్రాలు, సర్వీసు పుస్తకాలతో తప్పక హాజరు కావాలన్నారు.

ఆర్టీసీలో పార్శిల్ సర్వీసు ప్రారంభోత్సవం

అరసవల్లి, న్యూస్‌టుడే: ఆర్టీసీలో పార్శిల్ సర్వీసును ఆదివారం ప్రారంభించారు. నగరానికి చెందిన వ్యాపారవేత్త ప్రకాష్‌బాబు దీన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఇంతవరకు పార్శిల్ సర్వీస్‌ను ఏఎన్ఎల్ అనే సంస్థ వినియోగించేది. ఇకపై ఆర్టీసీయే నడపనుంది. లగేజీలు, కొరియర్లు, కవర్లు, సామగ్రి ఆర్టీసీ బస్సుల్లోనే పార్శిల్ సర్వీస్ ద్వారా రవాణా చేయనున్నట్లు డిప్యూటీ సీటీఎం శ్రీనివాసరావు చెప్పారు. జీపీఎస్ సిస్టం ద్వారా బస్సు ఎక్కడ ఉందో తెలుసుకొనే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో నరసన్నపేట, టెక్కలి, పలాస, బత్తిలి, పాతపట్నం, పాలకొండ, సొంపేట, ఉంగరాడ మెట్ట, కొత్తూరు, రాజాంలలో ఈ సౌకర్యాన్ని కల్పించామన్నారు. కార్యక్రమంలో కమర్షియల్ మేనేజర్ ఎం.సన్యాసిరావు, డిపో మేనేజర్లు ఢిల్లీశ్వరరావు, అరుణకుమారి, సీఐలు అమరశివుడు, శ్రీనివాసరావు, పీఆర్వో బి.ఎల్.పి.రావు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ పార్శిల్ సర్వీసును ప్రారంభిస్తున్న ప్రకాష్‌బాబు

మీ సేవలో మేము!

- మీ సేవ కేంద్రాలకు 44 సేవల కేటాయింపు
- అందుబాటులో సీజీఆర్ఎఫ్, 1912 టోల్‌ఫ్రీ నెంబరు
- విద్యుత్తు సమస్యలకు సత్వర పరిష్కారం

విద్యుత్తు సమస్యల పరిష్కారానికి తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ గతంలో ఏర్పాటు చేసిన కాల్‌సెంటర్లను ఎత్తివేసింది. వాటి స్థానంలో మీ సేవ కేంద్రాలకు అనుసంధానం చేసింది. విద్యుత్తు వినియోగదారులు గతంలో విద్యుత్తు సమస్యలు ఏమైనా ఉంటే వాటిని విద్యుత్తు కాల్‌సెంటర్లలో ఫిర్యాదు చేసి పరిష్కారం పొందేవారు. వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన తేదీన వచ్చిన ఛైర్మన్‌కు నేరుగా ఫిర్యాదు చేసుకునేవారు. విద్యు త్తు అంతరాయాలు, సమస్యల పరిష్కారానికి 1912 టోల్‌ఫ్రీ నెంబరును అందుబాటులో ఉంచింది.

– న్యూస్‌టుడే, గుజరాతీపేట(శ్రీకాకుళం)

అంతా మీసేవ కేంద్రాల ద్వారానే: ● విద్యుత్తు సమస్యలు, ఇతర పనులేమైనా ఉన్నా అంతర్జాలం ద్వారా ఫిర్యాదు చేసుకునే సదుపాయం అందుబాటులోకి తెచ్చింది. ● విద్యుత్తుకు సంబంధించిన 44 రకాల సేవలను ప్రభుత్వం మీ సేవ కేంద్రాలకు బదలాయించింది. ● వినియోగదారులు మీ సేవ కేంద్రాలకు వెళ్లి నిర్ధేశిత రుసుము చెల్లించి ఫిర్యాదు నమోదు చేసుకుంటే చాలు పరిష్కారమైనట్లే. ● కొత్తగా విద్యుత్తు కనెక్షన్ కావాలనుకునేవారు, గృహ, వాణిజ్య, మతసంబంధమైన, పారిశ్రామిక, కుటీర పరిశ్రమలు, సౌర విద్యుత్తు, వీధిదీపాలు, వ్యవసాయం, గ్రామీణ రక్షిత తాగునీటి సరఫరా, ఎన్టీఆర్ జలసిరి, తాత్కాలిక విద్యుత్తు, ఎన్టీఆర్ సుజల పథకం తదితర సేవలు కావాల్సినవారు మీ సేవ కేంద్రాలకు వెళ్లి నమోదు చేయించుకోవాలి. ● లోడ్ మార్పిడి, వినియోగదారుల ఫిర్యాదులు, మీటరు సంబంధ సమస్యలు, విద్యుత్తు సర్వీసుల బదిలీ, పది రోజుల తాత్కాలిక సరఫరా, లైన్‌మార్పు, బదిలీ చేయడం, తొలగించడం, శాశ్వతంగా ఉపసంహరించడం, చిరునామా మార్పిడి, అదనపు స్తంభాల అవసరం, నియంత్రికల మార్పు, 24 గంటల సరఫరా, కేటగిరీ మార్పిడి, పేరు మార్పిడి తదితర సేవలన్నీ మీ సేవ కేంద్రం ద్వారానే నిర్వహించుకోవాలి.

విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) ద్వారా గత మూడేళ్లలో వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారం వివరాలు...

సంవత్సరం	ఫిర్యాదులు	పరిష్కారం	పరిష్కారం కానివి
2015	78	78	00
2016	55	55	00
2017	36	30	06

నిరంతర పర్యవేక్షణ: ● మీ సేవ కేంద్రాల ద్వారా వినియోగదారులు చేసుకున్న దరఖాస్తులను ఎస్ఈ కార్యాలయంలో సాంకేతిక డీఈ పర్యవేక్షణలో నిరంతరం పరిశీలిస్తుంటారు. ● జిల్లా వ్యాప్తంగా ఉన్న మీ సేవ కేంద్రాల నుంచి అప్‌లోడ్ అయిన వాటిని ఇక్కడ సిబ్బంది నిరంతరం పరిశీలించి వాటికి అవసరమైన అనుమతులు అంతర్జాలం ద్వారానే ఇస్తారు. ● ప్రతి బుధవారం ఈపీడీసీఎల్ సీఎండీ ముదావత్‌నాయక్ వీడియో సమావేశం ద్వారా ఒకొక్క జిల్లా నుంచి ఎంత మంది దరఖాస్తు చేశారు, వాటి పరిస్థితి, ఎన్ని పరిష్కారమయ్యాయి?, ఎన్ని కాలేదు? తదితర వివరాలు తెలుసుకోవడంతోపాటు వాటి పరిష్కారానికి పలు సూచనలిస్తారు. ● మీ సేవ కేంద్రాలకు అందిన దరఖాస్తును ఏఈకి పంపిస్తారు. దాన్ని పరిశీలించిన ఆయన చేసిన దరఖాస్తు ఆధారంగా ఎంత డబ్బు చెల్లించాలి (అంచనా)?, ఎన్ని రోజుల్లో పని పూర్తి చేస్తారు? తదితర వివరాలు తెలియజేస్తారు. ● నిర్దేశిత డబ్బు చెల్లించాక తనిఖీ నిర్వహించి పనులు ప్రారంభిస్తారు. ● వినియోగదారుడు చెల్లించిన అంచనా మొత్తం సరిపోతే సరే లేదంటే వ్యత్యాసం చెల్లించాలని వివరిస్తారు.

జిల్లాలో 420 మీ సేవ కేంద్రాలు: ● జిల్లాలో 420 మీ సేవ కేంద్రాలున్నాయి. శ్రీకాకుళం డివిజన్‌లో 244, టెక్కలి డివిజన్‌లో 174 ఉన్నాయి. ● గతేడాది ఆగస్టు 15వ తేదీన ఆయా కేంద్రాల ద్వారా విద్యుత్తు సేవలు ప్రారంభించారు ఇప్పటి వరకు 30,203 దరఖాస్తులు రాగా, 27,166 పరిష్కరించారు. ● మిగిలినవి కార్పొరేట్ కార్యాలయం స్థాయిలో పరిష్కరించనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చు...



నెలవారీ జరిగే విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికకు హాజరై సమస్యను పరిష్కరించుకోవచ్చు. సదస్సులో సాధ్యం కాని వాటిని కార్పొరేట్ కార్యాలయంలో పరిష్కరిస్తాం. సమస్యలున్నవారు ఈ నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేస్తే తక్షణ చర్యలు తీసుకుంటాం.

-దుంపల ధర్మారావు, సీజీఆర్ఎఫ్ ఛైర్మన్

టోల్‌ఫ్రీ నెంబరు **18004255333**
08912564704, 2701055

జాప్యానికి మాదే బాధ్యత



తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ 44 రకాల సేవలను మీసేవ కేంద్రాలకు అప్పగించినప్పటికీ, వాటిని నిరంతరం పర్యవేక్షించి వినియోగదారులకు ఏ స్థాయిలో కూడా ఇబ్బందులు కలగకుండా నిర్దేశిత తేదీల్లో పరిష్కారమయ్యేలా చర్యలు చేపడుతున్నాం. వీటి వీటి పరిష్కారంలో జాప్యం జరిగితే పూర్తి బాధ్యత ఏపీఈపీడీసీఎల్‌దే.

- దత్తి సత్యనారాయణ, ఎస్ఈ, ఏపీఈపీడీసీఎల్



ఈపీడీసీఎల్ ఎస్ఈ కార్యాలయంలో మీసేవ నుంచి వచ్చిన దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు

ఆదివారము.. రానివారము!

- ఒక్కపూట విధులకు హాజరుకాని వైద్యులు
- రోగులకు వైద్యసేవలందించిన వైద్యసిబ్బంది

ఆదివారం... జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిస్థితి చూస్తే అత్యంత దయనీయంగా దర్శన మిచ్చాయి.ఏ ఒక్క కేంద్రంలో కూడా ఒక్కపూట విధులు నిర్వహించాల్సిన వైద్యాధికారి కానరాని పరిస్థితి నెలకొంది. కేవలం వైద్యసిబ్బంది రోగులకు వైద్యసేవలందించారు. 'న్యూస్‌టుడే' ఆదివారం నిర్వహించిన పరిశీలనలో పలు అంశాలు వెలుగు చూశాయి. చాలా చోట్ల అసలు కేంద్రాలే తెరుచుకోకపోగా, అన్ని చోట్లా వైద్యులు లేకపోవడం గమనార్హం. కేంద్రాలకు వచ్చిన రోగులకు అరకొరగా హాజరైన వైద్యసిబ్బందే మందులు, మాత్రలు అందించి పంపించడం విశేషం.

-న్యూస్‌టుడే, బృందం

న్యూస్‌టుడే పరిశీలన

'అత్యవసరమైతేనే వస్తాను'



చిత్రంలో కనిపిస్తున్న వీరు సంతకవిటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉదయం 10 గంటలకు వచ్చిన రోగులు. వీరికి ఆర్‌సీహెచ్-2 స్టాఫ్‌నర్సు హేమలత వైద్యసేవలందించారు. వైద్యాధికారి, ఇతర సిబ్బంది లేరు. తాను స్థానికంగానే ఉంటున్నానని, అత్యవసరమైతే వస్తానని వైద్యాధికారిణి జి. భార్గవి తెలిపారు.

ఆమె ఒక్కరే దిక్కు



లావేరు మండలం మురపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు స్టాఫ్‌నర్సే దిక్కవుతున్నారు. ఉదయం 10 గంటల సమయంలో స్టాఫ్‌నర్సు మంగమ్మ, హెల్త్ సూపర్‌వైజర్, అటెండర్ ఉన్నారు. రోగులకు వీరే వైద్య పరీక్షలు చేసి పంపుతున్నారు. దీనిపై వైద్యాధికారి సుభాష్ మాట్లాడుతూ వైద్యం కోసం విశాఖపట్నం వెళ్లానన్నారు.

ఏఎన్ఎం మాత్రమే..!



ఎల్ఎన్‌పేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్క ఏఎన్ఎం సుజాత మాత్రమే ఉన్నారు. కేంద్రానికి వచ్చిన రోగులకు మందులిచ్చి పంపారు. మిగిలినవారెవరూ హాజరుకాలేదు. దీనిపై వైద్యాధికారిణి రెడ్డి హేమలత మాట్లాడుతూ వారాంతపు సెలవు తీసుకున్నానని, స్టాఫ్‌నర్సు పోస్టు ఖాళీగా ఉందన్నారు.

మాకేం పనుల్లేవా?



ఇది నందిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తెరవని వైద్యుని గది. ఉదయం కేవలం ఆసుపత్రిలో ఫార్మాసిస్టు తప్ప వైద్యాధికారి, ఇతర వైద్య సిబ్బంది ఎవరూ లేరు. కేంద్రానికి వచ్చిన రోగులకు మందులు ఇచ్చి పంపారు. ఈ విషయమై న్యూస్‌టుడే వైద్యాధికారి చలమయ్యతో మాట్లాడగా మీకెందుకు, మాకేం పనుల్లేవా అని బదులిచ్చారు.



తెరుచుకోని తలుపులు

మండాకురిటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తెరుచుకోలేదు. దీనిపై వైద్యాధికారి భార్గవ మాట్లాడుతూ తాను సెలవులో ఉన్నానని, పూర్తిస్థాయిలో సిబ్బందిని లేకపోవడంతో కేంద్రానికి తాళాలు వేయాల్సి వచ్చిందన్నారు.

ఫార్మాసిస్టు ఒక్కరే..!

వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 10.30 గంటల నుంచి 12 గంటల వరకు ఫార్మాసిస్టు సోమేశ్వరరావు ఒక్కరే ఉన్నారు. మిగిలినవారు లేరు. కేంద్రానికి వచ్చిన కుక్కకాటు బాధితురాలికి ఈయనే టీకా వేశారు. దీనిపై వైద్యాధికారి ప్రసాద్ మాట్లాడుతూ అమలపాడు ఆరోగ్య ఉపకేంద్రానికి వెళ్లానన్నారు.



ఆలస్యంగా సిబ్బంది...రోగులకు ఇబ్బంది

జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉదయం 10 గంటలకు కూడా తెరుచుకోలేదు. ఈ సమయంలో రోగులు చికిత్సకు వచ్చి పడిగాపులు కాశారు. అనంతరం సిబ్బంది వచ్చి వారికి చికిత్స అందించారు. ఈ విషయమై వైద్యాధికారిణి నిహారిక మాట్లాడుతూ తాను సెలవులో ఉన్నానని, వైద్యసిబ్బంది సకాలంలో హాజరు కావాలని చెప్పానన్నారు.





ఆమె అటు... వీరిటు

స్టాఫ్‌నర్సు దస్త్రాల నిర్వహణ పనుల్లో ఉండగా, బయట రోగులు వేచి ఉన్న ఈ దృశ్యం సరుబుజ్జిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనిది. ఉదయం 10 గంటల సమయంలో స్టాఫ్‌నర్సు సత్యవతి దస్త్రాల పనుల్లో ఉండగా, 10.20 గంటల అనంతరం రోగులొచ్చారు. వీరికి ఆమె మందులిచ్చి పంపించేశారు. ఆది వారం కావడంతో వైద్యాధికారి, ఇతర వైద్యసిబ్బంది రాలేదని సిబ్బంది చెప్పారు.



ఆరుగురొచ్చినా ఆమె రాలేదు

గుత్తావల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరుగురు వైద్యసిబ్బంది మాత్రమే ఉన్నారు. వైద్యాధికారిణి, ఇతర సిబ్బంది రాలేదు. రోగులకు వీరే సేవలందించారు. ఎంపీహెచ్ఈవో జనార్దనరావు మాట్లాడుతూ ఆదివారం అత్యవసరమైతేనే వైద్యాధికారిణి వస్తారన్నారు.

ఇద్దరూ ఏఎన్ఎంలే



కొళిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు ఏఎన్ఎంలు మాత్రమే ఉన్నారు. కేంద్రానికి వచ్చిన రోగులకు వీరే సేవలందించారు. దీనిపై వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత పని కారణంగా సెలవు తీసుకున్నానన్నారు.

ఇద్దరే...



నరసన్నపేట మండలం మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 10.15 గంటల సమయంలో హాజరైంది క్షేత్రవిధులు నిర్వహించాల్సిన మాకివలస ఆరోగ్య సహాయకుడు, పీహెచ్ఎన్ మాత్రమే. వైద్యుడు, ఇతర వైద్య సిబ్బంది రావాల్సి ఉండగా, వీరు మాత్రమే వచ్చారు. దీనిపై వైద్యాధికారి అప్పలనాయుడు ఎం.ఆర్. టీకా సర్వేలో ఉండడంతో రాలేదన్నారు.

జీతం నిలిపివేస్తాం



వైద్యాధికారులు ఆదివారం సెలవు రోజని చెప్పి రాకుండా ఉండకూడదు. ఒక్కపూట విధుల్లో ఉండాలి. నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవు. ఇద్దరు వైద్యాధికారులున్న చోట ఒక్క వైద్యాధికారి ఒక పూట ఉదయం తప్పనిసరిగా ఉండాలి. ఒక్క వైద్యాధికారి ఉన్నచోట రోస్టర్ ప్రకారం వైద్యాధికారి, సిబ్బందిలో ఒకరు అందుబాటులో ఉండాలి. పీహెచ్‌సీకి వచ్చిన వారికి తప్పనిసరిగా వైద్యం చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. దీన్ని విస్మరించేవారికి ఆ రోజు వేతనం జీతం నుంచి మినహాయించడమే కాకుండా శాఖాపరమైన చర్యలు చేపడతాం. వైద్యాధికారి కూడా ఆసుపత్రికి రానప్పటికీ, సెలవురోజుల్లో విధుల్లో ఉన్న సిబ్బంది రోగుల అవసరాన్ని బట్టి వైద్యాధికారికి తెలియజేస్తే తప్పనిసరిగా వచ్చి చికిత్స అందించాలి.

-సనపల తిరుపతిరావు, డీఎంహెచ్‌వో, శ్రీకాకుళం



టీకా సాకుగా

మందస మండలం బుడంబొ ప్రాథమిక కేంద్రం తెరుచుకోలేదు. ఎం.ఆర్. టీకా కార్యక్రమం ఉండడంతో ఎవరూ హాజరుకాలేదని వైద్యాధికారి శరత్‌చంద్రశివకుమార్ చెబుతున్నారు.

కిందిస్థాయి సిబ్బందే



చిత్రంలో కనిపిస్తున్న వీరు వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కిందిస్థాయి వైద్యసిబ్బంది. ఉదయం 11 గంటల సమయంలో వీరు తప్ప వైద్యాధికారి, ఇతర వైద్యసిబ్బంది లేరు. దీంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు తిరుగుముఖం పట్టారు.



ఎల్.టి. వైద్య పరీక్షలు

వైద్యుల్లేని ఈ దృశ్యం హిరమండలం మండలం చొర్లంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనిది. వైద్యులు లేకపోవడంతో ఎల్.టి. శారద రోగులకు వైద్య పరీక్షలు చేశారు. వైద్యాధికారి రాజేష్‌ప్రధాన్ ఆదివారం సెలవుపై ఉన్నట్లు తెలిపారు.

'అంతగా ఉండరండి'



అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 11 గంటల సమయంలో స్టాఫ్‌నర్సు ఎం.యశోద విధుల్లో ఉన్నారు. ఫార్మాసిస్టు హృదయా నందకుమార్ పీహెచ్‌సీ పనులు నిమిత్తం బయటకు వెళ్లినట్లు ఆమె తెలిపారు. ఆసుపత్రిలో వైద్యాధికారి, మరో ఇద్దరు ల్యాబ్‌టెక్నీషియన్ల విభాగాలు తెరుచు కోలేదు. రోగులకు ఈమె వైద్యసేవలందించారు. వైద్యాధికారి భార్గవ్‌ప్రసాద్ మాట్లాడుతూ ఆదివారం ఆసుపత్రికి రోగుల తాకిడి ఉండదన్నారు.



ఆదివారం సెలవే!

ఇది జి.సిగడాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. ఉదయం 10 గంటల సమయంలో మూసే ఉంది. అటెండర్ మురళీ మధ్యాహ్నం 12 గంటలకు వచ్చి సోమవారం రావాలని రోగులు పంపించేసి వెళ్లిపోయారు. దీనిపై వైద్యాధికారిణి గౌతమిప్రియాంక మాట్లాడుతూ తాను, స్టాఫ్‌నర్సు స్వాతి సెలవులో ఉన్నామని, మరో స్టాఫ్‌నర్సు దీవెనమ్మ అందుబాటులో ఉంటారన్నారు.



'సమాచారమిస్తే వస్తాం'

సారవకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వీరు ఆర్సీహెచ్ స్టాఫ్‌నర్సు మంగమ్మ, ఎఫ్ఎన్‌వో సోమేశ్వరరావు. రోగులకు వీరే వైద్య పరీక్షలు నిర్వహించి మందులిచ్చారు. దీనిపై వైద్యాధికారి టి.శ్రీకాంత్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో సమాచారమిస్తే వస్తానన్నారు.

ఒక్కరే!



ఈయన ఆరోగ్యసహాయకుడు కృష్ణారావు. తిలారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈయనొక్కరే ఉన్నారు. మిగిలినవారెవరూ రాలేదు. రోగులకు ఈయనే చికిత్స అందించారు. దీనిపై వైద్యాధికారి హరికిరణ్ మాట్లాడుతూ అనుమతితోనే సెలవు తీసుకున్నానన్నారు.

ఏ పీహెచ్‌సీలోనైనా అంతేనట!

చిత్రంలో కనిపిస్తున్నవారు గార ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఒకే ఒక్క స్టాఫ్‌నర్సు. ఉదయం 10.30 గంటల నుంచి 11.30 సమయంలో గార, కళింగపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కేవలం స్టాఫ్‌నర్సులు తప్ప ఎవరు హాజరు కాలేదు. శ్రీకూర్మం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశిక్షణ విద్యార్థిని, స్టాఫ్‌నర్సు, ఈవో తప్ప ఎవరూ లేరు. దీనిపై శ్రీకూర్మం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ప్రియరంజితపట్నాయక్ మాట్లాడుతూ ఆదివారం ఏ పీహెచ్‌సీలోనైనా ఒక్క స్టాఫ్‌నర్సు, అటెండరు మాత్రమే ఉంటారని బదులిచ్చారు.



TENTH Mathematics

Polynomials

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x} + 2$ ii) $5x^{1/3} + 3$

iii) $4x^{-1} + \frac{1}{x^2}$ iv) $1 + x^2 + x^3 + x^4 + ...$

v) $\sqrt{-2}\,x^2 + 5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2 + 5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}\,y - 2$

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}\,x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

ప్రతిభ

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}\,p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as $ax + b$ where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS

Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II 3) Only II & III 4) Any two of the three 5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III 3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III 4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III 3) All I, II & III 4) The question cannot be answered even with the information in all the three statements 5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III 4) The question cannot be answered even with the information in all the three statements. 5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm. 3) 100.8 sq. cm. 4) Cannot be determined 5) None of these



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6 4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm 4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle = $\frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle = $\frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number = $\frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle =12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

ప్రతిభ

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

‘ఆనంద లహరి’ కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో ‘మజీద్ ఎ అమన్’ పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)

ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మోహసిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి ‘ఉల్చి ఫ్రీడం గార్డియన్’ పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?

ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన ‘తల్ అఫర్’ నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ ‘ఇస్లామిక్ స్టేట్’ నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)

ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా ‘గో మారడోవియా’ పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?

ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?

ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)

ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)

ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?

ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)

ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?

ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)

ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



★ మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకూ ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.

★ ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.

★ ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.

★ ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియెన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా ‘స్వరక్ష’ పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)

ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?

ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?

ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?

ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?

1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం ‘సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌వోపీ)గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌వోపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. ‘ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్’ అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?

ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



✪ దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం ‘బిగ్‌బెన్’ 2017 ఆగస్టు 21 న మూగబోయింది.

✪ వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్నప్పటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.

✪ 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?

1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.

ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

జవాబులు

1–ఎ	6–ఎ	11–డి	16–ఎ	21–ఎ
2–బి	7–ఎ	12–ఎ	17–సి	22–డి
3–డి	8–బి	13–డి	18–సి	23–డి.
4–సి	9–సి	14–ఎ	19–డి	
5–బి	10–బి	15–సి	20–డి	

రహదారి ప్రమాదంలో ఒకరి మృతి

● మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

● గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రమాదం

జమ్ము(నరసన్నపేట), న్యూస్‌టుడే: నరసన్నపేట మండలం జమ్ము సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో జలుమూరు మండలం టెక్కలిపాడు పంచాయతీ శివారు గ్రామం గొల్లపేటకు చెందిన పాస గణేష్ (23) మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన తాన్ని గంగయ్య, తాన్ని అశిరప్పడు తీవ్రంగా గాయపడ్డారు. నరసన్నపేట నుంచి స్వగ్రామం గొల్లపేటకు ద్విచక్రవాహనంపై వెళుతుండగా, గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో గణేష్ అక్కడక్కడే మృతి చెందారు. గంగయ్య, అశిరప్పడులు తీవ్రంగా గాయపడగా, 108 వాహనంలో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. ఏఎస్ఐ రమేష్‌బాబు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంటికి చేరే సమయాన: పాస గణేష్ నరసన్నపేట పట్టణంలో భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ సాయంత్రానికి స్వగ్రామం గొల్లపేట వెళుతుంటారు. ఎప్పటిలానే పనిముగించుకుని ఆదివారం రాత్రి తన ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరారు. మార్గమధ్యంలో అదే గ్రామానికి చెందిన గంగయ్య, అశిరప్పడులు గొల్లమంద నుంచి ఇంటికి నడిచి వస్తుండగా, వారిని కూడా తీసుకెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. మరికొద్దిసేపట్లో స్వగ్రామానికి చేరుతారనగా



ప్రమాదంలో మృతి చెందిన పాస గణేష్

ప్రమాదానికి గురయ్యారు. భారీ వర్షం కురుస్తుండగా ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఆధారం కోల్పోయిన నిరుపేద కుటుంబం: గణేష్‌కు భార్య తులసమ్మ, కుమార్తె, తల్లి సరస్వతి ఉన్నారు. గణేష్ మృతితో ఆ కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయింది. దినసరి కూలీగా పని చేస్తేనే ఆ కుటుంబం జీవనం సాగించేది. కుమారుడు మృతితో తల్లి సరస్వతి కన్నీరు మున్నీరుగా రోదిస్తున్నారు. తమ కుటుంబానికి మగదిక్కు లేకుండా పోయిందన్నారు. మరోపక్క ప్రమాదానికి కారణమైన వాహనం కోసం పోలీసులు గాలిస్తున్నారు. ద్విచక్రవాహనాన్ని ఓ వ్యాను ఢీకొట్టిందని స్థానికులు చెబుతున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా:** బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: **స్పెషల్ అభి'రుచి':** ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు** (విధి 2) (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:**వసంతం**(డైలీ సీరియల్), 04-30: **ఢీ 10** (రిపీట్), 06-00: **శ్రీభాగవతం** (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్).

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతి చినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **ఆలీతో సరదాగా:** నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: **సినీవారం:** (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 నా షో నా ఇష్టం రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)

★ **డా.ఈటీవీ** – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)

★ **యోగమంత్ర** (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)

★ **గెట్‌సెట్‌ఫిట్** (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

★ **అమృతం** (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)

★ **హెల్దీ & టేస్టీ** – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)

★ **ఆరోగ్యమస్తు** (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)

★ **ఆయుష్** (ఉ. 9:30)

★ **లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్** (ఉ. 10:00)

★ **అందరికి ఆరోగ్యం** (ఉ.10:30)

★ **విహారి** (మ. 12:00, సా. 6:30, రా. 10:00)

★ **హెల్దీ డయాబెటిక్** - (మ. 1:30)

★ **జీవనరేఖ – విమెన్స్ హెల్త్** (మ. 2:00, రా. 7:00)

★ **బాడీ మైండ్ & సోల్– అంతరంగం** (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్. వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – బనానా చీజ్ పొర్రిడ్జ్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ)** – గ్రీన్ స్మూతీ, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – షెజ్వాన్ టోఫు పరోటా, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - ఆపిల్ స్వీట్ బూందీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - అవకాడో ఓట్స్ ఛాట్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)** – మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటో, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - పైనాపిల్ రసం, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, **మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్** – చిల్లి గార్లిక్ పొటాటోస్, **మ.2.30: చోటా షెఫ్** – ఎగ్ సలాడ్, **మ.3.30: అతిథి** – మీ ఇంటింటి నేస్తం, **మ.5.15: స్నాక్స్** - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక **ఆలయం, ఆస్టిన్ అమెరికా** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO — **ఉదయం:** 06-00 జొనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

రసాయనిక పురుగు మందులు వాడకుండా సస్యరక్షణ

సేంద్రియ ఎరువులను వాడుతూ రైతుకు అందుబాటులో ఉన్న సహజ సస్యరక్షణ పద్ధతులను కూడా పాటిస్తేనే సేంద్రియ సాగులో సరైన దిగుబడులు సాధించవచ్చని పొదిలి వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు తెలియజేశారు.

వేసవి దుక్కులు: వేసవిలో పొలాన్ని లోతుగా దున్నడం ద్వారా నేలలో వృద్ధి చెందే పురుగుల పెరుగుదలను కొంతవరకు నిరోధించవచ్చు. నిద్రావస్థలో ఉన్న పురుగును బయటపడేలా చేయడం ద్వారా పిట్టలకు ఆహారమయ్యేలా చేయవచ్చు. నేల భౌతిక పరిస్థితులను మార్చడం ద్వారా పంట దిగుబడిని అధికం చేయవచ్చు.

అంతరపంటలు: ఒకే పొలంలో రెండు లేదా మూడు పంటలను పండించడం ద్వారా ఏదేని కారణాల వల్ల ఒక పంట దిగుబడిలో రైతు పొందిన నష్టాన్ని రెండవ పంటలో తగ్గించుకోవచ్చు. జొన్న, కంది అంతరపంటలుగా సాగు చేసుకోవడం ద్వారా జొన్న పంట వెన్ను తొడిగే దశలో పక్షులను ఆకర్శిస్తుంది.

ఎర పంటలు: ముఖ్యమైన పంటకు దగ్గర లోనే పురుగులను ఆకట్టుకోవడానికి బంతి మొక్కలను ఎర పంటగా వేయడం ద్వారా కందిని ఆశించే శనగపచ్చ



చేనులో ఆమర్చిన పంగల కర్రలు

పురుగును అరికట్టవచ్చు. పురుగును ఆకర్షించడానికి బంతి పూల పంట ఉపయోగపడుతుంది.

పంగల కర్రల ఏర్పాటు: పురుగులను తిని నాశనం చేయడంలో పక్షులను ముందుగా మనం చెప్పుకోవాలి. ఎకరాకు పది చొప్పున పక్షులు కూర్చునేందుకు పంగల కర్రలను నాటడం ద్వారా శనగపచ్చ పురుగు లార్వాలను తినేలా చేయవచ్చు. కొయ్య దుంగ కాని పంగల కొయ్యకు మట్టి పాత్రను కట్టి, నీటితో నింపి జొన్న గింజలు కలిపి పక్షులను ఆకట్టుకోవచ్చు.

పశువుల పేడ, మూత్రం వాడకం: పశువుల పేడ, మూత్రం మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా కొంత వరకు పురుగుల అభివృద్ధిని అరికట్టవచ్చు. ఈ మిశ్రమం చల్లినప్పుడు గుడ్లు పెట్టడానికి పురుగులు ఇష్టపడవు. ఈ మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా పురుగు పెరుగుదలను అరికట్టడం మాత్రమే కాకుండా నేలను సారవంతం చేసి పైరు ఎదుగుదలకు దోహదం చేస్తుంది. ఆశించిన ఫలితాలు రావాలంటే రోజు మధ్యాహ్నం మూడున్నర గంటల తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లాలి.

మిరప, వెల్లుల్లి మిశ్రమం వాడకం: మూడు లేదా నాలుగు కిలోల పచ్చి మిరపకాయలను బాగా దంచి 8 లీటర్ల నీళ్లలో కలపాలి. బాగా దంచిన 400-750 గ్రా. ఎల్లిగడ్డలను, 150-200 మి.లీ. కిరోసిన్‌లో వేసి కలపాలి. ఈ రెండింటిని ఒక రాత్రంతా నానబెట్టాలి. ఈ రెండింటిని కలిపిన మిశ్రమాన్ని కర్రతో కలిపి పల్చటి గుడ్డతో వడగట్టాలి. 50-100 గ్రాముల సబ్బు పొడిని మిరప, ఎల్లిగడ్డల ద్రావణంతో కలిపి సిద్ధం చేసుకోవాలి. దీనిని 50-80 లీటర్ల నీటితో కలిపి ఒక ఎకరా పంటపై చల్లడానికి వాడుకోవచ్చు.


–న్యూస్‌టుడే, పొదిలి

అపరాలలో పల్లాకు తెగులు నివారణ

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్లదోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుందని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జి.చిట్టిబాబు, డాక్టర్ ఎం.సురేష్‌కుమార్ సూచించారు.

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్లదోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు.



పల్లాకు తెగులు సోకిన పైరు

పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

–న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)

అదిగదిగో అవకాశం



- అక్టోబరు 6 నుంచి 17 వరకు విజయనగరంలో ఆర్మీ నియామక ర్యాలీ
- ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్ విద్యార్హత ఉంటే చాలు
- జిల్లా నుంచి వేల సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే అవకాశం
- ప్రణాళికతో సన్నద్ధమైతేనే విజయం

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటేనే ర్యాలీకి అనుమతి

గతంలో నేరుగా వెళ్లిపోవడం..అక్కడ భారీగా వచ్చే అభ్యర్థులతో రద్దీగా మారిపోవడం..అందరికీ అన్ని రకాలుగా అవస్థలు ఎదురుకావడంతో ప్రస్తుతం తొలుత అన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలనే నిబంధన విధించారు. అక్టోబరు ఆరు నుంచి 17 వరకు విజయనగరంలో జరిగే ఆర్మీ నియామక ర్యాలీకి హాజరు కాదలుచుకున్న అభ్యర్థులు వచ్చే నెల 20లోగా జాయిన్ ఇండియన్ ఆర్మీ.ఎన్ఐసీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లి తమ వివరాలు నమోదుచేసుకోవాలి. ఇలా నమోదు చేసుకున్నవారందరికీ సెప్టెంబరు 21 నుంచి అదే వెబ్‌సైట్‌లో అడ్మిట్ కార్డులు అందుబాటులో ఉంటాయి. వాటి ప్రింటవుట్‌తో నిర్దేశించిన రోజు సమయానికి హాజరు కావాల్సి ఉంటుంది.

న్యూస్‌టుడే- పాత శ్రీకాకుళం, శ్రీకాకుళం నగరం

ప్రస్తుత రోజుల్లో భారత రక్షణ దళాల్లో చేరాలని.. అందులోనూ ఆర్మీలో ఉద్యోగాన్ని అందిపుచ్చుకోవాలని.. తద్వారా దేశానికి సేవలందించాలని కలలు కనే యువకులు జిల్లాలో చాలామంది. ఇలాంటి వారికి అవకాశం అందిపుచ్చుకునే సందర్భం మళ్లీ వచ్చింది. సాధారణ విద్యార్హతలతో ఉద్యోగ నియామక ప్రకటనలు కరవైపోతున్న ప్రస్తుత రోజుల్లో కేవలం ఎనిమిదో తరగతి.. పదో తరగతి.. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతలతో సైన్యంలో వివిధ ఉద్యోగాలను చేజిక్కించుకునే అవకాశం ఎదురొస్తున్నది. అక్టోబరు 6 నుంచి 17 వరకు విజయనగరంలోని రాజీవ్ గాంధీ క్రీడా మైదానంలో ఆర్మీ నియామక ర్యాలీ జరుగనుంది. మొత్తం ఆరు రకాల ఉద్యోగాల భర్తీకి ఈ నియామక ర్యాలీ నిర్వహిస్తారు. ప్రారంభంలోనే నెలకు రూ. 24 వేల జీతం, ఇతర సదుపాయాలు.. ఉద్యోగ విరమణ అనంతరం జీవితాంతం పింఛన్‌తో కూడిన రిజర్వేషన్ ఆర్మీ ఉద్యోగాల ప్రత్యేకం. ర్యాలీకి ఇంకా నెలకు పైగా సమయం అందుబాటులో ఉంది. ఇప్పటినుంచి కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా సన్నద్ధమైతే కొలువు సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులు.. ఆర్మీ ఉద్యోగాల ఆశావహుల కోసం జిల్లా యువజన సంక్షేమశాఖ ఉచిత శిక్షణ సైతం అందిస్తోంది. ఇక అభ్యర్థుల వైపు నుంచి సాధన ప్రారంభించడమే ఆలస్యం.

వయసు, ఎత్తు, బరువు, ఛాతీ కొలతలు ఇలా..

- సోల్జర్ జనరల్ డ్యూటీ ఉద్యోగానికి 17 సంవత్సరాల ఆరు నెలల నుంచి 21 సంవత్సరాలు, మిగిలిన వాటికి 17 సంవత్సరాల ఆరు నెలల నుంచి 23సంవత్సరాలు మధ్య వయసు ఉండాలి.
- ఎత్తు సోల్జర్ క్లర్క్ / స్టోర్ కీపర్ టెక్నికల్ ఉద్యోగానికి 162 సెం.మీ.లు, సోల్జర్ ట్రేడ్స్‌మెన్, సోల్జర్ జనరల్ డ్యూటీ ఉద్యోగాలకి 166 సెం.మీ.లు, మిగిలినవాటికి 165 సెం.మీ.ల చొప్పున ఎత్తు ఉండాలి.
- బరువు సోల్జర్ ట్రేడ్స్‌మెన్ ఉద్యోగానికి 48 కిలోలు, మిగిలిన అన్ని ఉద్యోగాలకు 50 కిలోల బరువు కనీసం ఉండాలి.
- ఛాతీ కొలత సోల్జర్ ట్రేడ్స్‌మెన్ ఉద్యోగానికి 76 సెం.మీ.లు, మిగిలిన అన్ని ఉద్యోగాలకు 77 సెం.మీ.లు ఉండాలి. అన్ని ఉద్యోగాలకూ ఊపిరి పీల్చినప్పుడు కనీసం అయిదు సెం.మీ.లు ఎక్కువ పెరగాలి.

దేహదారుఢ్య పరీక్షలు ఇలా..

- 1.6 కిలోమీటర్ల పరుగు పందాన్ని అయిదు నిమిషాల 30 సెకెన్ల లోపు పూర్తి చేయాలి. పుల్ అప్స్ మధ్యలో ఆపకుండా కనీసం ఆరు తీయాల్సి ఉంటుంది. తొమ్మిది అడుగుల గొయ్యి అవతలకి దూకాలి. ఒక కడ్డీపై నిలబడి చేతులు చాచి బ్యాలెన్స్‌డ్‌గా నడవాలి.

సందేహాల నివృత్తికి

- డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.జాయిన్‌ఇండియన్‌ఆర్మీ.ఎన్ఐసీ.ఇన్ వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చు.
- విశాఖపట్నంలోని ఆర్మీ నియామక కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. ఫోన్ నంబరు - 08912754680

ఇతర కీలకాంశాలు

● ఆర్మీ ఎంపికలు పూర్తిగా ఉచితంగా చేపడతారు. ఎవరికీ ఏవిధమైన రుసుము చెల్లించనవసరం లేదు. ● ఎంపిక సమయంలో అభ్యర్థులు నకిలీ ధ్రువపత్రాలు, తప్పుడు సమాచారం సమర్పించినట్లు నిర్ధరణ అయితే శిక్షలు ఉంటాయి. అన్ని అసలు ధ్రువపత్రాలతో హాజరు కావాలి. ● విద్యార్హత, స్థానికత (నేటివిటీ), కుల, పుట్టిన తేది, విద్యాసంస్థ నుంచి తీసుకున్న టీసీ, గ్రామ పరిపాలనాధికారి ధ్రువీకరించిన నడవడిక ధ్రువపత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలి. ఆపై ఎన్‌సీసీ, క్రీడలు, కంప్యూటర్ పరిజ్ఞానం తదితర ధ్రువపత్రాలు ఉంటే తీసుకెళ్లాలి. పదో తరగతి లోపు అర్హత ఉన్నవారు చివరి తరగతి మార్కుల జాబితాపై ప్రధానోపాధ్యాయుని ధ్రువీకరణ (అటెస్టేషన్) చేయించాలి. ఆధార్ కార్డును కూడా తీసుకెళ్లాలి. అన్ని ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను గెజిటెడ్ అధికారులతో అటెస్ట్ చేయించి తీసుకెళ్లాలి.● కొత్తగా తీయించుకున్న 3445 మి.మీ.ల సైజు కలిగిన 12 ఫొటోలు తీసుకురావాలి. ఫొటో తీయించుకున్నప్పుడే దిగువన పేరు, పుట్టిన తేదీ వచ్చేలా ప్రింట్ తీయించుకోవాలి. లేకపోతే తరువాత అయినా రాయాల్సి ఉంటుంది.

● మాజీ సైనికులు, వితంతువుల పిల్లలు ర్యాలీకి హాజరైతే సంబంధిత ధ్రువపత్రాలు, తండ్రితో ఉన్న ఫొటోలను తీసుకురావాల్సి ఉంటుంది. సంబంధిత మాజీ సైనికుడు మీదనే ఆధారపడుతున్నట్లు నోటరీ చేయించిన అఫడవిట్ సమర్పించాల్సి ఉంటుంది. ● శరీరంపై పచ్చబొట్టు ఉన్నవారికి అనుమతి ఉండదు.● వృత్తివిద్యా కోర్సులతో ఇంటర్మీడియట్ చేసినవారిని అనుమతించరు. ఇలాంటివారు పదో తరగతి విద్యార్హత ఉన్న ఉద్యోగాల ఎంపికలకు హాజరుకావచ్చు.● 18 ఏళ్లలోపు వయసు కలిగిన అభ్యర్థులు తమ తల్లిదండ్రుల నుంచి నోటిఫికేషన్ జతచేసిన నాన్ జ్యుడిషియల్ స్టాంప్ పేపరుపై సంతకం చేయించుకుని రావాలి. అలాగే వివాహితులను ర్యాలీకి అనుమతించరు.● క్రీడల్లో గత రెండేళ్లలో అంతర్జాతీయ క్రీడల్లో భారత్ తరపున ఆడినవారికి, జాతీయ క్రీడల్లో రాష్ట్రం నుంచి ఆడినవారికి, రాష్ట్రస్థాయిలో జిల్లా తరపున ఆడి మొదటి రెండు స్థానాల్లో నిలిచినవారికి, విశ్వవిద్యాలయం తరపున ఆడినవారికి దేహదారుఢ్య పరీక్షల్లో సడలింపు, రాతపరీక్షలో బోనస్ మార్కులు కేటాయిస్తారు.

ప్రతిభనే నమ్ముకోండి.. దళారులను కాదు..



జిల్లాకు చెందిన ఆర్మీ నియామక ర్యాలీకి హాజరయ్యేవారంతా తొలుత జాయిన్ ఇండియన్ ఆర్మీ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వచ్చేనెల 21 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండే అడ్మిట్ కార్డు ప్రింటవుట్‌తో నిర్దేశించిన రోజున హాజరుకావాల్సి ఉంటుంది. ఈ నియామక ర్యాలీ పూర్తిగా నిజాయతీగా, నిబంధనలకు లోబడే పకడ్బందీగా జరుగుతుంది. అవకతవకలకు ఏమాత్రం ఆస్కారం లేదు. అభ్యర్థులంతా తమ వ్యక్తిగత ప్రతిభను మాత్రమే నమ్ముకోవాలి. ఉద్యోగాలిప్పిస్తామనే దళారులను ఎలాంటి పరిస్థితుల్లోనూ నమ్మవద్దు.

–జి.సత్యానందం, జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి, శ్రీకాకుళం

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి



విజయనగరంలో అక్టోబరు 6 నుంచి 17 వరకు జరిగే ఆర్మీ నియామక ర్యాలీకి సంబంధించి హాజరు కాదలుచుకున్న జిల్లాకు చెందిన అభ్యర్థులకు ఉచిత శిక్షణను ఇవ్వనున్నాం. ఇందుకోసం ఆగస్టు 30న పాలకొండ డివిజన్ పరిధిలోని అభ్యర్థులకు పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో, 31న శ్రీకాకుళం డివిజన్ పరిధిలోని అభ్యర్థులకు కోడి రామ్మూర్తి స్టేడియంలోనూ, టెక్కలి డివిజన్ అభ్యర్థులకు కాశీబుగ్గ పోలీస్ మైదానంలోనూ ఎంపికలు నిర్వహించనున్నాం. వీటిల్లో హాజరై ఎంపికయినవారికి మాత్రమే తరువాత నెలరోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నాం. మరిన్ని వివరాలకు సందేహాలకు 98499 09078, 98499 13078, 08942 240601 నెంబర్లలో సంప్రదించవచ్చు.

–బి.వి.ప్రసాదరావు, ముఖ్య కార్యనిర్వహణాధికారి, సెట్‌శ్రీ, శ్రీకాకుళం

భర్తీ చేయనున్న ఉద్యోగాలు.. అవసరమయ్యే విద్యార్హతలు

ఉద్యోగం	విద్యార్హత నిబంధనలు
1. సోల్జర్ టెక్నికల్	భౌతిక, రసాయన శాస్త్రాలు, గణితం, ఆంగ్లం సబ్జెక్టులతో ఇంటర్మీడియట్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అన్ని సబ్జెక్టుల్లో కనీసం 40 శాతం మార్కులు పొంది ఉండాలి.
2. సోల్జర్ టెక్నికల్ (ఏవియేషన్ అండ్ ఎమ్యునిషన్ ఎగ్జామినర్)	భౌతిక, రసాయన శాస్త్రాలు, గణితం, ఆంగ్లం సబ్జెక్టులతో ఇంటర్మీడియట్ చదివి ఉండి 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అన్ని సబ్జెక్టుల్లో కనీసం 40 శాతం మార్కులు పొంది ఉండాలి. (లేదా) పదో తరగతిలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది అనంతరం మెకానికల్/ఎలక్ట్రికల్/ఆటోమొబైల్/కంప్యూటర్ సైన్స్ / కెమికల్ / ఎలక్ట్రానిక్స్ అండ్ ఇనుస్ట్రుమెంటేషన్‌లలో ఏదైనా ఒక బ్రాంచిలో ఇంజనీరింగ్ డిప్లొమా పొందిఉండాలి.
3) సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట	భౌతిక రసాయన శాస్త్రాలు, జీవశాస్త్రం, ఆంగ్లం సబ్జెక్టులతో ఇంటర్మీడియట్ చదివి ఉండి 50 శాతం ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అన్ని సబ్జెక్టుల్లో కనీసం 40శాతం మార్కులు పొంది ఉండాలి. (లేదా) భౌతిక, రసాయన శాస్త్రాలు, వృక్షశాస్త్రం, జీవశాస్త్రం సబ్జెక్టులతో బీఎస్సీ డిగ్రీ సాధారణ ఉత్తీర్ణత కలిగిఉండాలి
4) సోల్జర్ జనరల్ డ్యూటీ	పదో తరగతి ఉత్తీర్ణత (గ్రేడింగ్‌లో అయితే సీ-2 గ్రేడ్ లేదా 4.75 పాయింట్లు)
5) సోల్జర్ ట్రేడ్స్‌మెం	హౌస్‌కీపర్, మెస్ కీపర్, సైస్ పోస్టులకు కేవలం ఎనిమిదో తరగతి ఉత్తీర్ణత చాలు. చెఫ్, డ్రెస్సర్, పెయింటర్, ఆర్టిసన్, స్టీవర్డ్, సపోర్ట్ స్టాఫ్, టైలర్, వాషర్‌మెన్ పోస్టులకు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.
6) సోల్జర్ క్లర్క్ / స్టోర్ కీపర్ టెక్నికల్	ఆర్ట్స్, సైన్స్, కామర్స్ గ్రూపుల్లో దేనిలోనైనా 60 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత. ప్రతి సబ్జెక్టులోనూ కనీసం 50 శాతం మార్కులు వచ్చిఉండాలి. ఆపైన డిగ్రీ తదితర విద్యార్హతలు ఉన్నప్పటికీ మార్కులను మాత్రం ఇంటర్మీడియట్‌లో వచ్చినవాటినే పరిగణనలోకి తీసుకుంటారు.

ఎర్రన్న విగ్రహం ధ్వంసానికి యత్నం

టెక్కలి, న్యూస్‌టుడే: టెక్కలి బైపాస్ కూడలిలో జగతిమెట్ట కూడలిలో ఉన్న దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహ ధ్వంసానికి ఓ వ్యక్తి ప్రయత్నించాడు. ఆదివారం ఉదయం విగ్రహం పైకెక్కి తలపై కూర్చుని రాళ్లతో కొడుతున్న సమయంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలకు సమాచారం రావడంతో అక్కడకు చేరుకుని అడ్డుకున్నారు. సంతబొమ్మాళి మండలం ఆకాశలఖవరం పంచాయతీ సీరపువానిపేట గ్రామానికి చెందిన రమేష్‌రెడ్డిగా గుర్తించిన ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం దేశం నేతలంతా ఎర్రన్నాయుడు విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఉన్మాద చర్యలను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరిరావు, మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు హనుమంతు రామకృష్ణ, నాయకులు చాపర గణపతిరావు, బెహరా కాళి, మట్ట పురుషోత్తం, దుక్క రవికుమార్‌రెడ్డి, దలి రాజేంద్రప్రసాద్‌రెడ్డి, మామిడి నారాయణ, పేర మురళి, శివరావు, పంగ తవిటయ్య, భీమారావు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న దేశం నేతలు, (అంతర చిత్రంలో) విగ్రహంపై వ్యక్తి

190 సీట్లు అదనంగా మంజూరు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ పరిధిలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరానికి 3, 5, 8 తరగతుల్లో ప్రవేశం కోసం 190 సీట్లు అదనంగా గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ మంజూరు చేశారని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్, డిప్యూటీ డీఈవో గున్ను రామ్మోహనరావులు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో తీసిన లాటరీలో మిగిలిన విద్యార్థులకు మాత్రమే ప్రస్తుతం మంజూరైన 190 సీట్లలో మెరిట్ ప్రకారంగా అవకాశం కల్పించడానికి నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 30వ తేదీ ఉదయం పది గంటలకు ఐటీడీఏ వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఒరిజినల్ కుల ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు.

మెట్టుగూడ జలపాతం సందర్శన

సీతంపేట, న్యూస్‌టుడే: మండలంలోని మెట్టుగూడ వద్ద గల మెట్టుగూడ జలపాతాన్ని సీతంపేట, పార్వతీపురం ఐటీడీఏల పీవోలు ఎల్.శివశంకర్, లక్ష్మీషాల కుటుంబ సభ్యులు ఆదివారం సందర్శించారు. జలపాతం వద్ద గల ప్రకృతి అందాలను వీక్షించారు. అనంతరం సీతంపేటలోని రవికెలబంద వద్ద జలవిహార్‌ను సందర్శించి పరిశీలించారు. పీవో శివశంకర్ సతీమణి, వాటర్‌షెడ్ ఏపీడీ డి.లక్ష్మి, పార్వతీపురం పీవో సతీమణి, ఇతర కుటుంబ సభ్యులు సందర్శించారు.

హాయ్! బుజ్జీ!!

కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది
– అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

చిలిపి ప్రశ్న

సముద్రము మధ్యలో ఏముంటుంది?

ఒకే ప్రశ్న



ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.

1


2


అది ఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దెవరు?


a


b


c


ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!

కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.



మన దేశంలో ఐదు, పది వేల నోట్లూ ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.

గ్రాఫిక్: పార్థు

మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.



మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

- మేం ఎక్కడ తయారయ్యామన్నది దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్నమాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!

టీచర్: రామూ! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?
రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!



టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?
కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

– **తోట తిరుపతిరావు,** విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

– **సంగనబట్ల రామకిష్టయ్య**

జవాబులు: ఒకే ప్రశ్న: 5.62 గ్రాములు
చిలిపి ప్రశ్న: ద్ర
చెప్పుకోండి చూద్దాం: 1. నోయిడా 2. ముంబయి
అది ఎవరు: a

సుడోకు

5	3	8	2	7	4	9	1	6
6	9	4	1	8	3	5	2	7
1	2	7	9	5	6	4	8	3
9	7	5	3	2	1	6	4	8
2	6	1	7	4	8	3	5	9
4	8	3	5	6	9	1	7	2
3	5	2	6	1	7	8	9	4
8	1	9	4	3	2	7	6	5
7	4	6	8	9	5	2	3	1

మిర్తిబట్టికి మహర్దశ



కొన్నావీధిలో ఆనవాళ్లు లేని మిర్తిబట్టి

(మొదటిపేజీ తరువాయి) తరువాత గుత్తేదారునితో ఒప్పందం చేసుకున్న నాటినుంచి ఏడాదిన్నర గడువులో ఈ పనులు పూర్తి చేయనున్నారు. ఈ కాలువతో పాటు ఈ కాలువకు అనుసంధానంగా ఉన్న గొంటి వీధి, రామలక్ష్మణ కాలనీ, విశాఖ ఏ, బీ, బ్యాంకర్సు కాలనీ, తదితర ప్రాంతాల్లో 500 మీటర్ల మేర సీసీ కాలువల పనులు చేపట్టనున్నారు.

మురుగునీటి శుద్ధికి మరో రూ. 30 కోట్లతో ప్రతిపాదనలు

ఈ కాలువ ద్వారా వచ్చే మురుగునీరు పొన్నాడ వంతెన వద్ద నేరుగా నదిలో కలువకుండా శుద్ధి చేసి అనంతరం నదిలో విడిచిపెట్టేందుకు పొన్నాడ కొండ వద్ద నదిని ఆనుకుని రూ. 30 కోట్లతో మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించారు. అమృత్ పథకంలో ఈ పనులు చేపట్టేందుకు ప్రజారోగ్య శాఖ రూపొందించిన ఈ పనులకు ప్రభుత్వం సాంకేతిక అనుమతులు మంజూరు చేశారు. మిగతా ప్రక్రియ పూర్తయితే టెండర్లు పిలిచే అవకాశం ఉంది. తొలి దశగా కాలువ నిర్మాణ పనులు పూర్తయితే రెండో దశలో నీటి శుద్ధి కేంద్రం పనులు కూడా చేపట్టనున్నారు. ఈ రెండు పనులు పూర్తయితే నగరంలో సగం ప్రాంతాల్లో మురుగు, వరదనీటి సమస్య పరిష్కారంతో పాటు నాగావళి కలుషితం కాకుండా నివారించేందుకు అవకాశం ఉంటుంది.

ఆక్రమణల చెరలో..

ఆదివారంపేట, బలగ ప్రాంతాలకు చెందిన పంట భూములతో పాటు చాపురం పంచాయతీ, పాత్రునివలస, ఖాజీపేట పరిధిలో పంట పొలాలకు సాగునీరు అందించే ఈ కాలువ గతంలో నీటిపారుదల శాఖ పరిధిలో ఉండేది. ఆ తరువాత ఈ కాలువను ఆనుకుని పంచాయతీల పరిధిలో పెద్దఎత్తున కాలనీలు ఏర్పాటు కావడంతో నిర్వహణ బాధ్యతలను నగరపాలక సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. నేడు ఈ కాలువ చాలా ప్రాంతాల్లో ఆక్రమణలకు గురైంది. కొన్నిచోట్ల పూర్తిగా ఆక్రమణలకు గురై ఉనికి కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఎ.ఎస్.ఎన్.కాలనీ, ద్వారకానగర్, డీసీసీబీ కాలనీ, బ్యాంకర్సు కాలనీ, ఇందిరావిజ్ఞాన్ భవన్ ప్రాంతంలో కాలువ పూర్తిస్థాయిలో ఆక్రమణలకు గురైంది. కొన్ని చోట్ల జాడ కూడా లేకుండా పోయింది. రెవెన్యూ దస్త్రాల ప్రకారం ఒక్కోచోట 10 నుంచి 15 అడుగుల మేర కూడా ఈ కాలువ ఉండాల్సి ఉంది. ఒకప్పుడు వందల ఎకరాల భూములకు సాగునీరు అందించే కాలువ నేడు అక్రమణలతో ఇరుకుగా మురుగుకాలువగా మారిపోయింది. ఆక్రమణల వల్ల భారీ వర్షాల సమయంలో పూర్తిస్థాయిలో వరదనీరు నది వరకు చేరక పలు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. గతంలో హుద్‌హుద్, జల్, లైలా, పైలిన్, నీలం తుపాన్ల సమయంలో ఈ కాలువను ఆనుకుని ఉన్న ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. పైలిన్ తుపాను సమయంలో కాలనీలు ముంపునకు ఈ కాలువ ఆక్రమణలే ప్రధాన కారణమని జిల్లా యంత్రాంగం గుర్తించింది. కాలువలో అక్రమణలు గుర్తించి తొలగించడంపై అప్పటి కలెక్టర్ సౌరభ్‌గౌర్ ప్రత్యేక దృష్టి సారించారు. నగరపాలక సంస్థలో పలుమార్లు నగరపాలక సంస్థ, రెవెన్యూ, పంచాయతీ, రహదారులు, భవనాలు, పోలీసు, సర్వే తదితర శాఖలతో సమావేశాలు ఏర్పాటు చేశారు. కాలువలో ఆక్రమణలు గుర్తించి తొలగించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున జేసీబీలు ఏర్పాటు చేసి పూడిక, ఆక్రమణల తొలగింపు చేపట్టారు. ఆక్రమణదారుల నుంచి ఒత్తిడి పెరగటంతో ఆక్రమణల తొలగింపు నిలిచిపోయాయి. నాటి నుంచి నేటి వరకు ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకునే నాథుడే కరవయ్యారు. అప్పటి నుంచి ప్రతి ఏటా రూ.లక్షలు వెచ్చించి నగరపాలక సంస్థ వర్షాకాలం ప్రారంభంలో పూడికతీత పనులు చేపట్టడం, మళ్లీ పూడిక పేరుకుపోవడం, నగరానికి మురుగు, వరద సమస్య తప్పకపోవడం పరిపాటిగా మారింది. ఈ కాలనీలో సీసీ కాలువ పనులు పూర్తయితే ప్రతి ఏటా పూడికతీతీ ఇబ్బందులు తొలగిపోతాయి.

కాలువ ఉన్న ప్రాంతాలు

నగరపాలక సంస్థ ఆధీనంలో ఉన్న ఈ కాలువ ప్రస్తుతం నగరంలోని పి.ఎస్.ఎన్.ఎం. హెచ్.సి. పాఠశాల నుంచి కొన్నా వీధి నుంచి పొన్నాడ వంతెన వరకు మాత్రమే ఉంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కాలువ ద్వారా నగరంలోని వన్‌వే ట్రాఫిక్ రహదారి, గొంటివీధి, బాకర్‌సాహెబ్‌పేట, ప్రకాశనగర్, సూర్యమహల్ నుంచి అరసవల్లి మిల్లు కూడలి, మహాలక్ష్మీనగర్, మండల వీధి పరిసర ప్రాంతాలు, జడ్పీ ఎదురుగా గల హౌసింగ్ బోర్డు కాలనీ, అరసవల్లిలోని పలు కాలనీల మురుగునీరు ఈ కాలవ ద్వారా నాగావళి నదిలో కలుస్తుంది. వీటితో పాటు విశాఖ ఏ, బీ, బ్యాంకర్సు కాలనీ పరిసర ప్రాంతాల నీరు కూడా ఈ కాలువ ద్వారా నదిలో చేరుతుంది.

సకాలంలో పనులు పూర్తి చేసేలా చర్యలు

అమృత్ పథకంలో భాగంగా టెండరు ప్రక్రియ పూర్తయిన తరువాత నిర్దిష్ట గడువులోగా మిర్తిబట్టి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. కాలువలో ఆక్రమణలు ఉంటే నగరపాలక సంస్థ, రెవెన్యూ, పంచాయతీ శాఖల సమన్వయంలో తొలగిస్తాం. నగర ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులు సజావుగా సాగేందుకు ప్రజలు సహకరించాలి. రెండో దశలో మురుగునీరు ట్రీట్‌మెంట్ ప్లాంటు పనులకు రూ. 30 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశాం. కొద్ది నెలల్లో ఈ పనులకు టెండర్లు పిలిచే అవకాశం ఉంది.

-పి.వెంకటరావు, ప్రజారోగ్యశాఖ కార్యనిర్వాహక ఇంజినీరు

విన్నపాలు.. బుట్టదాఖలు..!



వినతులు ఇచ్చేందుకు బారులు తీరిన అర్జీదారులు (దాచిన చిత్రం)

(మొదటిపేజీ తరువాయి) అడియాసలుగానే మిగిలిపోతున్నాయి.

నాలుగు నెలలు.. 7129 వినతులు..

జిల్లాలోని జిల్లా కేంద్రం, 38 మండలాల్లోని తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మూడు రెవెన్యూ డివిజన్లలో కలిపి గత నాలుగు నెలలుగా అంటే జిల్లా కలెక్టర్‌గా కె.ధనంజయరెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఈ నెల 23 వరకు పరిశీలిస్తే 7,129 వినతులు వచ్చాయి. వీటిలో కనీసం 50 శాతం కూడా పరిష్కారం కాలేదు. ఇందులో జిల్లాస్థాయి అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఆయా అధికారులు వినతుల పరిష్కారంపై చొరవ చూపకపోవడం వల్ల అర్జీదారులు ఫిర్యాదుల విభాగం చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఒక్కో అర్జీదారుడు ఫిర్యాదుల విభాగం చుట్టూ పలుమార్లు తిరుగుతున్నారు. దీన్ని సైతం అధికారులు తేలిగ్గా తీసుకోవడం వల్ల 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా ఫిర్యాదుల విభాగం పనితీరు మారింది.

ఒక్క వినతి పరిష్కరించని శాఖలు

జిల్లాలోని 86 ప్రభుత్వ శాఖల్లో 26 ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖలకు వచ్చిన వినతుల్లో ఒక్కటీ పరిష్కరించలేదు. వీటిలో ఒకే ఒక వినతి వచ్చిన శాఖలు కూడా ఉన్నాయి. దాన్నీ సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. వైద్య ఆరోగ్యశాఖకు 54 వినతులు రాగా ఒక్కటి కూడా పరిష్కరించలేదు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్‌కు 31 వినతులు, ఏపీ ఆర్ఈఐ సొసైటీకి 2, మందుల నియంత్రణ (డ్రగ్ కంట్రోల్) శాఖకు ఒకటి, ఏపీఈడబ్ల్యూఐడీసీకి ఒకటి, ప్రభుత్వ పరీక్షల విభాగానికి 6, ఆయుష్ శాఖకు ఒకటి, ఆరోగ్యశ్రీ ట్రస్టుకు 2, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్‌కు 2, సైనిక్ సంక్షేమ శాఖకు 2, అగ్నిమాపక శాఖకు ఒకటి, ఆర్టీసీకి 10, రవాణా శాఖకు 8, ట్రాన్స్‌కోకు 2, ఏపీఈపీడీసీఎల్‌కు 4, భూగర్భ జల శాఖకు 39, మైనార్టీ సంక్షేమ శాఖకు ఒకటి, సాంస్కృతిక శాఖకు ఒకటి, పట్టు పరిశ్రమకు 3, అటవీశాఖకు 12, మీ-సేవకు 2, ప్రణాళిక శాఖకు 16, సాధారణ పరిపాలన శాఖ 12 వినతులు వచ్చాయి. వీటిలో ఒక్క వినతిని కూడా ఈ శాఖలు పరిష్కరించలేదు.

డయల్ యువర్ కలెక్టర్‌లో..

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి వచ్చిన వినతుల పరిస్థితి కూడా ఫిర్యాదుల విభాగం మాదిరిగానే ఉంది. సగానికి పైగా వినతులు పరిష్కారానికి నోచుకోవడం లేదు. మే నెల నుంచి ఆగస్టు 23 వరకు పరిశీలిస్తే 168 వినతులు రాగా 68 వినతులను పరిష్కరించారు. పరిష్కారం కాకుండా ఉన్న 100 వినతుల్లో గడువులోగా పరిష్కరించాల్సినవి 22 ఉండగా.. గడువు పూర్తయినా పరిష్కరించనివి 78 వినతులు ఉన్నాయి.

ప్రధాన శాఖల్లో అపరిష్కృతంగా ఉన్న దరఖాస్తులు

శాఖ	మొత్తం అర్జీలు	పరిష్కరించినవి	అపరిష్కృతం
డీఆర్‌డీఏ	269	11	258
విద్యాశాఖ	124	3	121
స్త్రీ, శిశు సంక్షేమం	53	27	26
జలవనరుల	36	4	32
పాఠశాల విద్య	162	15	147
సర్వశిక్షా అభియాన్	18	8	10
గృహ నిర్మాణం	713	176	537
మున్సిపల్ పరిపాలన	189	55	134
సెర్ప్	697	207	490
ఉపాధి హామీ	92	20	72
గ్రామీణ నీటి సరఫరా	51	10	41
కమిషనర్, పంచాయతీరాజ్	438	69	369
పంచాయతీరాజ్ ఇంజినీరింగ్	62	23	39
బీసీ కార్పొరేషన్	68	44	24
బీసీ సంక్షేమం	49	6	43
గిరిజన సంక్షేమం	33	1	32
పోలీసు	199	17	182
వ్యవసాయం	95	60	35
పశుసంవర్ధకం	20	6	14
మత్స్యశాఖ	24	1	23
కళాశాల విద్య	31	2	29
ఉపాధి, శిక్షణ	101	50	51
దేవాదాయ	18	1	17
ఎక్సైజ్	68	16	52
ఆర్థిక శాఖ	27	1	26

పట్నం గుట్టు గూగుల్‌లో..!

(మొదటిపేజీ తరువాయి) భారీగా ఆదాయం కోల్పోతున్నాయి.

సర్వే ఇలా

జియాగ్రిఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జీఐఎస్) సర్వే, రెవెన్యూ డేటా ఆపరేషన్ సర్వే, డిజిటల్ డోర్ నెంబరింగ్ తదితర వాటిని తాజా సర్వేలో చేపడతారు. ఇందులో జీఐఎస్ సర్వే అత్యంత కీలకమైనదిగా అధికారులు భావిస్తున్నారు. మున్సిపాలిటీల ఆస్తులన్నీ ఈ సర్వే పరిధిలోకి వస్తాయి.

రెవెన్యూ డేటా ఆపరేషన్ సర్వే: పట్టణంలోని ప్రతి ఇంటికి వెళ్లి సర్వే సిబ్బంది భవన వివరాలు ట్యాబ్‌లో నమోదు చేస్తారు. ప్రాంతం, భవన విస్తీర్ణం, రహదారుల పరిస్థితి, కాలువల స్థితిగతులు ఇలా ప్రతి ఒక్క వివరాలు సేకరిస్తారు. పటంలో భవనం కనిపించేలా వివరాలు సేకరించి వాటిని ఆన్‌లైన్ చేస్తారు.

ఇవీ ఉపయోగాలు: ఇలా చేయడం వల్ల ప్రతి ఇల్లు, ఖాళీ స్థలం, రహదారి, కాలువ ఇలా ప్రతి అంశం అధికారికంగా నమోదవుతుంది. గూగుల్‌లో వీటి వివరాలు తెలుసుకొనే వీలుంటుంది. ప్రతి మున్సిపాలిటీలో వేలాదిగా నిర్మాణాలున్నా.. అసెస్మెంట్ల పరిధిలో కొన్నే చూపుతున్నారు. నిర్మాణాలన్నీ వీటి పరిధిలోకి రాకపోవడంతో.. మున్సిపాలిటీలకు ఆస్తి పన్ను వసూలు కావడం లేదు. ఈ విధానం ఇవల్ల అన్నింటినీ ఆస్తి పన్ను పరిధిలోకి తెచ్చే వీలుంటుంది. రహదారులు, కాలువల పరిస్థితి తెలుస్తుంది. వీటి నవీకరణ, నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసేందుకు అవకాశం ఉంటుంది. అధికారుల నివేదికతో సంబంధం లేకుండా రాజధాని స్థాయి నుంచే ఏ పట్టణం ఎలా ఉందో తెలుసుకోవచ్చు. మౌలిక వసతులు కళ్లకు కట్టినట్లు ఉంటుంది. ఆపత్కాలంలో సహాయక చర్యలు చేపట్టేందుకు తక్షణం చిరునామా, రూట్ మ్యాప్ అందుబాటులో ఉంటుంది. ఇవన్నీ ప్రజలకు ప్రయోజనంగా ఉంటాయి.

జాగ్రిఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం: ఈ సర్వేలో భాగంగా మున్సిపాలిటీలకు చెందిన ఆస్తులు, సామగ్రి గుర్తిస్తారు. రక్షిత తాగునీటి పథకాలు, విద్యుత్తు స్తంభాలు ఇలా ప్రతి అంశానికి ఇందులో చోటు కల్పిస్తారు. ఆయా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు.

ఇవీ ఉపయోగాలు: కాకిలెక్కలతో అధికారులు, సిబ్బంది తప్పించుకోవడానికి వీలుండదు. దాటవేత ధోరణిని నివారించవచ్చు. సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించేందుకు వీలుంటుంది.

డిజిటల్ డోర్ నెంబరింగ్: ప్రతి ఇల్లూ, ఖాళీ స్థలానికి ప్రత్యేక సంఖ్య కేటాయిస్తారు. ఆధార్ సంఖ్యలా దీన్ని పట్టణాలు ఆయా ఆస్తులకు సంబంధించి విశిష్ట సంఖ్యగా గుర్తిస్తాయి.

ఇవీ ఉపయోగాలు: ప్రస్తుతం ఇంటి నెంబర్లు గందరగోళంగా ఉంటున్నాయి. తాజా డిజిటల్ నెంబరింగ్ సిస్టంలో రాష్ట్రం, జిల్లా, మున్సిపాలిటీ, వార్డు, ఇంటి నెంబరు ఇలా ఒక క్రమపద్ధతిలో సంఖ్యలు కేటాయిస్తారు. దీంతో ఎక్కడి నుంచైనా ఇంటి నెంబరు చెబితే ప్రాంతం తెలుసుకొనే వీలుంటుంది.

పట్టణ వాసులు ఇలా చేయాలి

సర్వే బృందాలు ఇళ్లకు వచ్చినప్పుడు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు చూపాల్సి ఉంటుందని అధికార వర్గాలు అంటున్నాయి. భవన యజమానులు ఆధార్ గుర్తింపు కార్డు, భవనాల పన్ను రసీదు, నీటి పన్ను, విద్యుత్తు బిల్లు, ఇంటి ప్లాను ఇలాంటివి అందుబాటులో ఉన్నవన్నీ దగ్గర ఉంచుకుంటే మంచిది. ఇలా చేయడం వల్ల సర్వే ప్రక్రియ త్వరగా పూర్తవడానికి వీలవుతుంది.

సర్వేకు చర్యలు



జిల్లాలో త్వరలో సర్వే ప్రారంభమవుతుంది. ఇప్పటికే కన్సల్టెన్సీకి ప్రభుత్వం బాధ్యత అప్పగించింది. విశాఖపట్నం జిల్లాలో రెండు మున్సిపాలిటీల్లో చురుగ్గా సర్వే కొనసాగుతోంది. జిల్లాలో సర్వే పూర్తయితే ప్రజలకు చాలా సమాచారం గూగుల్‌లో అందుబాటులో ఉంటుంది. అన్ని వివరాలు ఆన్‌లైన్ చేయనుండడంతో వివరాలన్నీ పక్కాగా అందుబాటులో ఉంటాయి. మున్సిపాలిటీల ఆస్తులు పక్కాగా రికార్డు అవుతాయి. అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీలవుతుంది.

-కె.రమేష్, మున్సిపల్ ఆర్డీ, విశాఖపట్నం